# కర్నూలు | నంద్యాల వార్త

15 నవంబర్ 2022 మంగళవారం పేజీలు 4


## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ; ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, నవంబర్14, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేద లందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ఇంటి వద్దకే వివిధ సంక్షేమ పథకాల కింద లబ్ధి పందుతున్నారన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం లో భాగంగా సోమవారం టెలికాంనగర్‌లో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వార్డు, సచివాలయాల్లో పనిచేసు ఉద్యోగులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. వార్డుల్లో తాగునీటి సరఫరా, మురుగు కాలువలు, రోడ్లు, వీధి దీపాలు, హై ఓల్టేజీ సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకొస్తే త్వరలోనే పరిష్కారం చేయడం జరుగుతుం దన్నారు. అవినీతిరహిత రాష్ట్రంగా మార్చేం దుకు గానూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందేవారికి వారి ఖాతాల్లోనే నేరుగా నగదును జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నూతన పద్ధతులతో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నేటికీ వందశాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వర్షాలు కురవక రైతులు కరువు కాటకాలతో ఇబ్బందులు పడే వారన్నారు. అయితే నేడు వర్షాలు సంవృద్ధిగా కురుస్తున్నాయని, పంటలు బాగా పండు తున్నాయని, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తోందన్నారు. రైతులను అన్నివిధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. పేదల కోసం ప్రత్యేకంగా జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి స్థలాలు, ఇళ్లను మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ డా.మధు సూదన్, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు దేవా, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, రేణుక, స్టేట్ డైరెక్టర్ అహ్మద్‌బాషా, రేణుక, మంజుల,వ ఆర్డు కౌన్సిలర్ సురేష్, మాజీ



చైర్మన్ దేవదాసు, ఫయాజ్, దుర్గప్ప, గంగా ధర్, చలపతి, చిన్న అక్బర్ ఎజాస్, మాధవ రెడ్డి, వీరభద్రరెడ్డి, శీను, రామలింగేశ్వర యాదవ్, ఆర్‌వి బాబు, సుధాకర్, శంకర్, అమాన్, అక్బర్, నాగరాజు, లాలు, బాషా, ఫర్వాద్‌భాను, మాధవి, కాశీం, యేసోబు తదితరులు పాల్గొన్నారు.

# కార్తిక దీపకాంతులతో పులకించిన పుష్కరిణీ..!

శ్రీగిరిక్షేత్రం కార్తిక దీపకాంతులను విరజిమ్ముతుంది. భక్తజనసందోహంతో రద్దీని తలపిస్తుంది. శ్రీశైలక్షేత్రంలో కార్తిక మూడవ సోమవారం సందర్భంగా పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సవం మరియు పుష్కరిణిహారతిని నిర్వహించడం జరిగింది. లోక కల్యాణం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.కార్తికమాసంలో ప్రతి సోమవారం (మొత్తం 4 సోమవారాలు) ఈ కార్యక్రమాలు జరిపించబడుతాయి.

శ్రీశైలంప్రాజెక్టు, ప్రభాతవార్త :



2లో

## అధికవడ్డీల దందా..!



: పదిరూపాయల వడ్డీలకిచ్చి దౌర్జన్యాలు
: చితికిపోతున్న చిరువ్యాపారులు, పేదలు
: అనుమతులు లేకుండనే.. వడ్డి వ్యాపారాలు

సంఘజీవిగా జీవిస్తున్న మానవుని జీవన గమనాలు ఆర్థిక అవసరాలపై నడుస్తున్నాయి. ఆదునిక కాలంలో పెరిగిన సౌకర్యాలు, జీవనశైలి మార్పులకు అనుగుణంగా ఆర్థిక అవసరాలు పెరిగిపోతున్నాయి. బతుకు బండి నడవడం కోసం రుణాలు తీసుకోవడం తిరిగి చెల్లించడం అనాదిగా వస్తున్న అనవాయితీ. ప్రజల ఆర్థిక అవసరాలకు అప్పులు ఇవ్వడం కూడ ఒక వృత్తిగా మారింది. వడ్డిలకు రుణాలు ఇవ్వడాన్ని వృత్తిగా మార్చుకుని వ్యాపారంగా కొనసాగిస్తున్నారు. వడ్డి వ్యాపార నిర్వహణకు కూడ ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి. అనుమతులు ఉన్న వారు మాత్రం వడ్డి వ్యాపారాన్ని నిర్వహించాల్సి ఉంటుంది. అయితే ఎటువంటి అనుమతులు లేకుండనే అధిక వడ్డిలను వసూలు చేస్తూ ప్రజల రక్తాన్ని జలగల్లా పట్టి పీలుస్తున్న వడ్డి వ్యాపారుల దందాపై ప్రభాతవార్త కథనం.

2లో

**ప్యాపిలి నవంబరు14(ప్రభాతవార్త):** ప్యాపిలి పట్టణంలో వడ్డి వా ్యపా రులు సరికొత్త ఒరవడిని సృష్టిం చారు. గతంలో అప్పులు తీసుకున్న వారు ప్రతి నెల వడ్డిని చెల్లించి వెసులుబాటు ఉన్నప్పుడు పూర్తి స్థాయిలో రుణాలను చెల్లించే వారు. గతంలో నూటికి నెలకు రెండు రూపాయల వడ్డితో వ్యాపారులు ప్రజలు అప్పులిచ్చేవారు. అయితే నేడు వడ్డి వ్యాపారులు మాత్రం నెలకు కాకుండ 15రోజులకే వడ్డిలను వసూలు చేస్తున్నారు. చిరు వ్యాపారులు, పేద, మధ్యతరగతి ప్రజల అవసరాలను లక్ష్యంగా చేసుకుని నూటికి ఐదు రూపాయల నుండి పది రూపాయల వరకు వడ్డిలను వసూలు చేస్తూ వడ్డి వ్యాపారులు దందాను కొనసాగి స్తున్నారు. ఆర్థిక అవసరాల కోసం అప్పులు తీసుకున్న వారు ఎవ్వరికి చెప్పుకోలేక అధిక వడ్డీలను చెల్లించ లేక మనోవేధనను అనుభవిస్తు న్నారు. కొంతమంది అయితే..

## నిద్రమత్తులోకి జారుకున్న.. ఆలయ ఆదికారులు..!



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్14, ప్రభాతవార్త :** శ్రీగిరి క్షేత్రానికి పెద్ద అదికారులు,ఓ ఆదికారి సహాయ కమీషనర్,మరో అదికారి ఇంజనీరింగ్‌శాఖకు భాస్ ఈ ఇరువురు అదికారులకు క్షేత్రపాలన అదికారి కార్తిక సోమవారం నేపథ్యాం లో ప్రత్యేక విధుల్లో పాల్గోనమని చేప్తే భక్తుల రద్ది ఉండే విరాళాలా కౌంటర్ వద్ద మాకు మేమే మహ రాజుల మనుకున్నారేమొ సుమా..! మేమే పెద్ద అదికారులం భక్తులతో మాకేంటి,సిబ్బంది విధుల్తో మాకేంటి అనుకున్నారేమే సుమా ఎకంగా అయ్యావార్లు చల్లగా నిద్రమత్తులోకి జారుకోవటం ప్రత్యక్షంగా మీడియా కంటపడ్డారు. జామురాత్రి జాబిలమ్మ, జోలపాట అలా, జో...లాలీ... జో...జో... లాలీ జో.... అన్న సిని ఫక్కిలోని పాటవలే అదికారులే విధి నిర్వహణలో ఇలా ఉంటే క్రింది స్థాయి సిబ్బంది ఈ ఇరువురు అది కారుల తీరును చూసి మనస్సులోనే ముసిముసి నవ్వులోలికించారు.వారు చెస్తున్న నిద్రమత్తు డ్యూటి నుంచి కదిలిద్దామని సిబ్బంది తలంచిన అసలే పెద్ద అధికారులు ఎక్కడ వారి ఆగ్రహనికి గురిఅవుతామొనని మిన్నకుండిపోయారు.ఇది సాక్ష్యత్తు కార్తిక సోమవారంనాడు ఉదయం 7 గంటల నుండి 8 గంటల లోపు ఈ దృష్యం కేమెరాకు చిక్కింది. శ్రీగిరి క్షేత్రం భక్తుల రద్దితో కిటకిటలాడు తుంది. అసలే కార్తికమాసం మూడవ సోమవారం శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం కోరకు వెళ్లే భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివచ్చారు. ఈక్రమం లోనే భక్తుల సౌకర్యాలను, అవసరతలను తీర్చేందుకు క్షేత్రపాలన అదికారి తమ సిబ్బందికి ప్రత్యేకమైన విధులను నిర్వర్తించమని ఆదేశించారు. కనురెప్ప వాల్చులన్నా ఓ ప్రక్క భక్తుల రాకపోకలు,ఓప్రక్క భక్తులకు అవసరమైన టికేట్ల వివరాలు,శబ్దయంత్రాల ద్వారా అలికిడి ఇవన్ని క్రమేపి జరుగుతూనే ఉంటాయి.ఈ యొక్క అధికారుల నిద్రమత్తులోకి జారుకున్న తీరు చరవాణి వాట్సప్ గ్రూప్‌ల్లో వేయడంతో క్షేత్రంలో హల్‌చల్ చేసింది.ఈ విడియెను చూసిన ఉద్యోగులు,స్థానికులు కడుపుబ్బా నవ్వుకుంటున్నారు.

## భక్తులతో కిక్కిరిసిన.. దుర్గా భోగేశ్వరం..!

**గడివేముల, నవంబర్14, ప్రభాతవార్త :** మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి వారి దేవస్థానంలో కార్తీక 3వ సోమవారం సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులు పంచామృత కోనేర్లలో స్నానంఆచరించి స్వామివారికి మహన్యాస రుద్రాభిషేకములు, దీపధూప నైవేద్యములు, సమర్పించి స్వామివారి సేవలో పాల్గొన్నారు. వేకువజామునే మహిళలు దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు. ముఖ్య అతిథులుగా గడివేముల ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య, పాణ్యం సీఐ వెంకటేశ్వరరావు, కాకనూరు పీఠాధిపతి శివయోగానంద సరస్వతి స్వామివారు విచ్చేసి స్వామికి పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ రాచమల్లు గోపాలయ్య, పాలకమండలి సభ్యులు ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదులను కాలపరిమితిలోగ పరిష్కరించాలి..

### - ఫిర్యాదు దారుడు సంతృప్తి చెందాలి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, నవంబరు 14, ప్రభాతవార్తః** ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీహాల్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ స్పందన వినతులపై ప్రత్యేక దృష్టిసారించి సత్వర పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. బియాడ్ ఎస్ఎల్‌లో దరఖాస్తులను వేగంగా, గడువులోగ పరిస్కరించాలని పరిష్కారం కానీ సమస్యలకు ఎండార్‌మెంట్ ఇచ్చి క్లోజ్ చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందన కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అధికారులు అప్రమత్తతతో వ్యవహారించాలని సూచించారు. అన్నిశాఖల్లో కోర్టుకు సంబంధించిన కంటెంప్ట్ కేసులకు కౌంటర్ ఫైల్ చేయాలని అధికారులకు అదేశించారు. వార్త పత్రికల్లో ప్రతిరోజు వచే ్చ వ్యతిరేక వార్తలపై ఏరోజుకారోజు యాక్షన్ టెకెన్ రిపోర్టులతో పాటు రిజాయిండర్ల పంపాలని సంబంధిత అధికారులను కలెక్టరు అదేశించారు. సమస్యల పరిస్కార వేదికలో కొన్ని నంద్యాల పట్టణంలో పొన్నాపురం కాలని వాసులు చింతల జ్ఞానయ్య మాజీ సైనికులకు ఇచ్చిన ఇంటిని ప్లాట్ నం.49 హౌస్ నం.9645ను దౌర్జన్యంగా అక్రమించుకున్నారని ఫిర్యాదు చేశారు. బనగానపల్లె మండలం నందవరం దళిత కాలనీ వాసి మద్దిలేటి తాను వికలాంగుడనని డిగ్రీ వరకు చదువుకున్నానని దళిత కాలనీలో ఖాళీగా ఏర్పడే రేషన్‌డీలర్‌షిప్‌ను మంజూరు చేయాలని కోరారు. ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామస్థులు చిన్నవీరన్న తన పొలం 747/2లో 3.42 సెంట్లు పొలాన్ని అక్రమంగా తీసుకొని విత్తనం వేసిన పొలాన్ని చెడగొట్టి గొడవలు సృష్టిస్తున్నారని



ఫిర్యాదుచేశారు. మిడుతూరులో ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు కింద పనులు 98 శాతం పూర్తిచేశానని ఇందుకు సంబంధించి రూ.7 లక్షలు రిలీజ్ చేశారని, నాలుగు నెలల నుంచి బిల్లుల మొత్తం ఇవ్వకుండా సతాయిస్తున్నారని కాంట్రాక్టరు వెంకటప్రసాద్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఇంకా జిల్లా నుంచి 225 మంది అర్జీదారులు తమసమస్యలపై కలెక్టరుకు దరఖాస్తులు సమరి ్పంచారు.

## ప్రతి శనివారం హౌసింగ్ డే

### : స్పందన కార్యక్రమంలో కలెక్టర్ పి కోటేశ్వరరావు

**కర్నూలు, నవంబర్ 14, ప్రభాతవార్త :** ఇళ్ళ నిర్మాణం మరింత వేగవంతం అయ్యేందుకు ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలకు సంబంధించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగాను, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం అయ్యేలా అధికారులు దృష్టి సారించాలన్నారు.. ప్రారంభం కాని ఇళ్లను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.. అలాగే ప్రతి వారం బిలో బేస్మెంట్ లెవెల్ నుంచి బేస్మెంట్ లెవెల్ కు, బేస్మెంట్ లెవెల్ నుండి రూఫ్ లెవెల్కు, రూఫ్ లెవెల్ నుండి పూర్తి స్థాయికి పురోగతి ఉండాలన్నారు.. మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు తమ పరిధిలో ఉన్న లేఔట్ లకు వెళ్లి ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించాల న్నారు. వారం లో ఇళ్ళ నిర్మాణం లో ఎంతవరకు పురోగతి సాధించాం అని శనివారం స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమీక్షించుకో వాలని కలెక్టర్ ఆదేశించారు..సబ్ కలెక్టర్, ఆర్డీవో లు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుని ప్రతి రోజు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

పశ్చిమ ప్రాంతంలో జరుగుతున్న వలసలను నివారించేందుకు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. మండల స్థాయి అధికారులు గ్రామాలకు వెళ్లి వలసలు వెళుతున్న వారితో మాట్లాడి వారు ఎందుకు వెళుతున్నారో తెలుసుకోవాలన్నారు..ఉపాధి హామీ పనులు కల్పించి వారికి కూలీ ఎక్కువ పడేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డ్వామా పిడి అమర్ నాథ్ రెడ్డి ని ఆదేశించారు..పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన వివరాలు, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకుల ద్వారా ఇచ్చే రుణాలు, సబ్సిడీలు, ఎలా



దరఖాస్తు చేసుకోవాలి అన్న వివరాలతో అవగాహనా సదస్సు ను ఏర్పాటు చేయాలని పరిశ్రమ ల శాఖ జనరల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, ఎల్ డి ఎం వెంకట నారాయణ ను ఆదేశించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా అధికారులు ప్రతి వారం ఒక స్కూల్ లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించిన 8 అంశాల్లో వాలంటీర్ లతో ఇంటింటి సర్వే చేయించి యాప్ లో నమోదు చేయించాలని జడ్పీ సీఈవో నాసర రెడ్డి ని ఆదేశించారు.. క్లాప్ మిత్ర లకు జీతాలకు సంబంధించి నిధులు విడుదల అయ్యాయని, రెండు రోజుల లోపు జీతాలు అందించాలని డి పి వో నాగరాజు నాయుడు ను కలెక్టర్ ఆదేశించారు..

## పత్తికొండకు బస్సురావాలి సారూ..!

: గతంలో రోడ్డు లేక తిరగని బస్సులు
: రోడ్డు వేసిన రోడ్డెక్కని బస్సులు
: ప్రమాదమని తెలిసినా తప్పని ఆటోలలో ప్రయాణాలు
: సురక్షితమైన బస్సు ప్రయాణానికి ప్రజలు దూరం

**ప్యాపిలి నవంబరు14ప్రభాతవార్త :** ఒక ప్రాంతం నుండి మరోక ప్రాంతానికి వెళ్ళాలంటే రవాణ సౌకర్యాలు అవసరం. ప్రజలు ఒక గ్రామం నుండి మరోక గ్రామానికి వెళ్లడానికి వాహనా లలో ప్రయాణించాల్సిందే. వాహనాల రాకపోకల వల్ల ప్రాంతాల అభివృద్దితో పాటు ప్రజలకు సౌకర్యాలు పెరుగు తాయని చెప్పవచ్చు. ప్రజల రవాణ కోసం ప్రభుత్వం రోడ్డు రవాణ సంస్థను ఏర్పాటు చేసి బసు ్సలను నడుపుతు న్నది. బస్సు ప్రయాణం సురక్షితమని ఆర్టీసి బస్సులలో ప్రయాణించాలని ప్రచారం చేస్తున్న ఆర్టీసి సంస్థ మాత్రం అనేక ప్రాంతాలకు బస్సులను నడపడం లేదు. దీనితో ఆటోలలో ప్రయాణం ప్రమాదకరమని తెలిసినప్పటికి తప్పని పరిస్థితులలో ప్రజలు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. రోడ్డు సక్రమంగా లేవనే సాకుతో పలు గ్రామాలకు బస్సులను ఆర్టీసి అధికారులు నడపడం లేదు. ఇటివల రోడ్డు పూర్తి అయినప్పటికి ప్యాపిలి నుండి పత్తికొండకు బస్సు నడపలేని దుస్థితిపై ప్రభాతవార్త కథనం. నంద్యాల జిల్లాలో అతి పెద్ద మండలమైన ప్యాపిలి నుండి నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండకు బస్సు సౌకర్యం లేక పోవడం శోచనీ యం. ప్యాపిలి నుండి 33 కిలోమీటర్ల దూరంలో పత్తికొండ ఉంది. గతంలో రోడ్డు గుంతల మయంగా ఉందనే కారణంతో ప్యాపిలి నుండి పత్తికొండకు నడుస్తున్న బస్సును నిలుపుదల చేశారు. అయితే ఇటివల ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్యాపిలి నుండి పత్తికొండకు నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. కోత్తగా రోడ్డు వేసినప్పటికి ఆర్టిసి అధికారులు మాత్రం ప్యాపిలి నుండి పత్తికొండకు బస్సు సౌకర్యాన్ని పునరుద్దరించక పోవడం దారుణం. పత్తికొండకు వెళ్ళాలంటే బస్సులు లేక ప్రమాదకరమైనప్పటికి ఆటోలను ఆశ్రయించి ప్రజలు ప్రయాణి స్తున్నారు.



పాలకులు రోడ్డు వేశారు.. అధికారులు బస్సులను మరిచారు అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. అంతే కాకుండ ఆటోవాలాలు ప్రయాణికుల నుండి అధికచార్జీలను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. పత్తికొండకు వెళ్ళాలంటే ఇబ్బందికరంగా మారిందని ప్రయాణికులు చెపుతున్నారు. పత్తి కొండకు బస్సులో వెళ్ళాలంటే గుత్తి కి వెళ్ళి అక్కడి నుండి పత్తికొండకు వెళ్ళాల్సి ఉంటుందని, దీని వల్ల దూరంగా పెరగడంతో పాటు చార్జీల భారం కూడ పడుతుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైన ఆర్టీసి అధికారులు స్పందించి ప్యాపిలి నుండి పత్తికొండకు బస్సును నడపాలని ప్రజలు కోరారు.

## స్పందనకు వచ్చే ఫిర్యాదులు.. రిపిట్ కాకూడదు

### - స్పందనకు 75 ఫిర్యాదులు : జిల్లా ఎస్పీ



**నంద్యాల క్రైం, నవంబరు 14, ప్రభాతవార్తః** జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులు మరోమారు రిపిట్ కాకూడదని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అధికారులను హెచ్చరిం చారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్నిఆయన నిర్వహించారు. స్పందనకు 75 ఫిరా ్యలు స్వీకరించామని తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదుదారుల సమస్యలు తెలుసుకొని సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు ఫిర్యాదులపై చరవాణి ద్వారా అధికారులతో సమస్యలపై మాట్లా డారు. పిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అదేశాలు జారీచేశారు. చట్టపరిధిలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. స్పందనకు వచ్చే ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తేచర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కువగా ఫిర్యాదులు సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థికనేరాలు ఫిర్యాదులు వచ్చాయన్నారు. హైదరాబాద్‌కుచెందిన వెంకటసుబ్బమ్మకు తన తండ్రి అస్తిలో నలుగురు కొడుకులు ఒక కూతురు మేము అస్తిని పంచుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం మాఇద్దరు అన్నలైన పెద్దకొట్టాల గ్రామానికిచెందిన చిన్న సుబ్బరాయుడు, బాలకోటయ్య అనువారు తన స్థలాన్ని అక్రమించుకునే ప్రయత్నంలో వెంకటసుబ్బమ్మ స్థలంలో బోర్డు ఏర్పాటు చేశారని తనకు ఆ స్థలం రాసి ఇవ్వాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఎస్పీవి వివరించారు. కృష్ణాజిల్లా చింతలపాడు గ్రామ నివాసి అయిన కృష్ణయ్య నంద్యాల్లో ఎన్‌జిఒ కాలనీకి చెందిన సుబ్బారెడ్డికి చెందిన బందువులకు హోంగార్డు ఉద్యోగం ఇప్పిస్తానని రూ.5 లక్షలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశారని డబ్బులు ఇవ్వకపోగ భయపిస్తున్నారని ఫిర్యాదుచేశారు. కర్నూలుకుచెందిన ఎండి అల్తాఫ్ ఉశేన్ వద్ద నంద్యాల నడిగడ్డకుచెందిన మహబూబ్‌బాష రూ.3 లక్షలు అప్పుతీసుకున్నారు డబ్బు ఇవ్వమని అడిగితే సతాయిస్తున్నారని చివరికి ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని వికలాంగుడైన నాకు న్యాయం చేయాలని అల్తాఫ్ ఫిర్యాదులో వాపోయారు. కార ్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణ, డిఎస్పీ ఎస్సీసెల్ రామాంజినాయక్, సిఐ వాకా మురళీమోహన్‌రావు, ప్రభాకర్‌రెడ్డి ఎస్ఐలు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనలో అధికారుల విఫలం

### - కార్తీక స్నానానికి మహిళ భక్తులకు తప్పని తిప్పలు

**మహనంది, నవంబరు 14, ప్రభాతవార్తః** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో ఆలయ అధికారులు భక్తులకు మౌలిక వసతులుకల్పించడంలో పూర్తిగ విఫలమయినట్లు తెలుస్తోంది. కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పుణ్యస్నానాన్ని అచరించేందుకు రుద్రగుండం పుష్కరిణిలో స్నానాలు అచరించేందుకు వచా ్చరు. అయితే ఒకద్వారం తెరువడంతో మహిళా భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒకేద్వారం నుండి అటు పురుషులు, ఇటు స్త్రీలు స్నానం అచరించేందుకు వస్తుండడంతో మహిళభక్తులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.మహిళ భక్తులు ఆలయ అధికారులు ఇలా చేయడం ఏమిటని చేసేది ఏమిలేక పుణసా ్నానం అచరించి తిరిగి వెళ్లారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు స్పందించి క్షేత్రానికి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని మనం అశిద్దాం.



# కార్తిక దీపకాంతులతో పులకించిన పుష్కరిణీ

(మొదటి పేజీ తరువాయి)

**లక్షదీపోత్సవం:** ఈ దీపోత్సవ కార్యక్రమంలో పుష్కరిణి ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది. కార్తికమాసంలో దీపారాధనకు ఎంతో ప్రాముఖ్యముంది.ఈ మాసంలో దీపారాధననే కాకుండా దీపదర్శనం కూడా ఎంతో పుణ్యదాయకమని పురాణాలు చెబుతున్నాయి. కార్తిక దీపదర్శన వలన జాతిబేదం లేకుండా మానవులందరికి,ఇంకా పక్షులు, కీటాకాలు, జలచరాలు మొదలైన వాటికి,ఇంకా వృక్షాలను కూడా పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతారు.

**పుష్కరిణి హారతి,ధశవిధ హరతులు:** కార్తిక సోమవారం సందర్భంగా సాయంత్రం గం.7.00ల నుండి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణికి ధశవిధహరతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడ్డాయి. ముందుగా శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడ్డాయి.అనంతరం శ్రీస్వామి అమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హరతులను ఇవ్వడం జరిగింది.

**దశహారతులు – దర్శనఫలం:**

1) ఓంకారహరతి:-పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం. ఈ ఓంకారహరతిని దర్శించడం వలనద కష్టాలన్ని నివారించబడుతాయి. సకల శుభాలు కలుగుతాయి.

2) నాగహారతి: ఈ నాగహరతిని దర్శించడం వలన సర్పదోషాలు తొలగిపోతాయి.సంతానం కలుగుతుంది.

3) త్రిశూలహరతి: ఈ త్రిశూల హరితిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది.గ్రహదోషాలు నివారించబడుతాయి.

4) నందిహరతి: ఈ నందిహరతిని దర్శించడం వలన భయం,దుఖ:ము ఉండవు.ఆనందం, ఉత్సాహం లబిస్తాయి.

5) సింహహరతి: ఈ సింహహరతిని దర్శించడం వలన శత్రుబాధలు తొలగుతాయి.మనోధైర్యం కలుగుతాయి.

6) సూర్యహరతి: ఈ సూర్యహరతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది.దీర్ఘాయుష్షు లబిస్తుంది.

7) చంద్రహరతి: ఈ చంద్రహరతి దర్శించడం వలన మనశుద్ది కలిగి,ఈర్ష్య,అసూయ ద్వేషాలు తొలగిపోతాయి.మానసిక ప్రశాంతత లబిస్తుంది.

8) కుంభహరతి: ఈ కుంభహరతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. సంపదలు కలుగుతాయి.

9) నక్షత్రహరతి: ఈ నక్షత్రహరతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి.చేపట్టిన పనులలో విజయం లబిస్తుంది.

10) కర్పూరహరతి: ఈ కర్పూరహరతిని దర్శించడం వలన పాపాలన్ని తొలగిపోతాయి. యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్దిస్తాయి.

## అధికవడ్డీల దందా..!

**(మొదటి పేజీ తరువాయి)** వడ్డి వ్యాపారుల ఆగడాలను తట్టుకోలేక అజ్ఞతంలోకి వెళ్ళిపోతున్నారు. దీనికి తోడు దినసరి వడ్డిల పేరుతో కూడ వసూలు చేస్తునా న్నరనే వాదనలు ఉన్నాయి. నూటికి రోజుకు అర్ధరూపాయ ప్రకారం వడ్డిలను వసూలు చేస్తున్నారని చిరువ్యాపారులు చెపుతున్నారు. వ్యాపారాలకు పెట్టుబడుల కోసం దినసరి వడ్డిలకు అప్పులు చేసి సంపాదించిన సొమ్ములను వ్యాపారులు చేతిలో పెడుతూ కుటుంబాలను ఉపవాసాలు పెడుతున్నారు. ప్యాపిలిలో పెరిగిపోతున్న అధిక వడ్డిలకు అప్పులిస్తున్న అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికైన అక్రమ వడ్డి వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని కాల్‌నాగుల నుండి కాపాడాలని ప్రజలు కోరారు.

## సర్వేపల్లి స్కూల్‌లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

**కర్నూలు విద్య, నవంబరు 14, ప్రభాతవార్త:** నగరంలోని కృష్ణానగర్‌లో వున్న సర్వేపల్లి విద్యా నిలయం నందు చిల్డ్రన్స్ డే స్కూల్ యాజమాన్యం శేషన్న అరుణశ్రీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భవిష్యత్తుకు పౌరులని భక్తిశ్రద్ధలతో విద్యను అభ్యసించి అభివృద్ధి పథంలో నడవాలని విద్యార్థులకు తెలిపారు. నేటి సమాజంలో ప్రతిఒక్కరి అరచేతిలో ప్రపంచం ఉంది అదే సల్ ఫోన్ దానిలో మంచి ఉంది చేడు ఉంది తెలియని విషయాలను తెలుసుకొని సెల్ ఫోన్ ద్వారా మంచిని గ్రహించాలన్నారు. విద్యాలయాల్లో విద్యార్థులు తప్పు చేసినప్పుడు ఉపాధ్యాయులు శిక్షించిన పిదప తల్లిదండ్రులు పిల్లలకు సపోర్టుచేసి పిల్లలను చేడగొట్టకూడదని తల్లిదండ్రులకు సూచించారు. బాల్యంలో భక్తిశ్రద్ధలు ఉన్నవారే అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను విద్యార్థి దశ నుంచే మంచి చేడు నేర్చుకునేటప్పుడు గ్రహించకుండా ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే ఫ్యూచర్లో పెద్దలు తప్పులుచేసి పోలీసుల చేతిలో దెబ్బలుపడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. విద్యార్థి దశలోనే తప్పుచేసినప్పుడు ఉపాధ్యాయులు దండించడంపై ప్రశ్నించకుండా ఎం జరిగిందని ఆరాతీయాలని తల్లిదం డ్రులకు సూచించారు.

## విద్యార్థులకు పోటీలు

**నంద్యాల విద్య, నవంబరు 14, ప్రభాతవార్త:** నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని వారు జ్ఞాన సంపదను పెంచుకొని నూతన విద్యావిధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యను అభ్యసించి ఉన్నత పదవులు పొందాలని జిల్లాకలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. సోమవారం రెడ్‌క్రాస్ సొసైటి అధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ సమక్షంలో పట్టణంలోని 30 పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వర్‌రావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్‌బాష,మద్దిలేటి, డిఫ్‌ఓ రాజునాయక్‌లు పాల్గొని ప్రసంగించారు. శాంతి అభివృద్ధి అనే అంశంపై వ్యాసరచన పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మోడల్‌స్కూల్‌కు చెందిన రాజేశ్వరీ మొదటి బహుమతి రాగ, గుడ్‌షెప్పర్డుకు చెందిన సాయి వర్షితారెడ్డికి రెండవ బహుమతి రాగ, మూడవ బహుమతి మహితకు లభించింది. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనబరిచిన వారికి రెడ్ క్రాస్ తరుపున ప్రశంసపత్రం అందజేయడం జరిగింది.

## 18న మండల సర్వసభ్య సమావేశం

**బేతంచెర్ల,నవంబర్14,ప్రభాతవార్త:** మండల సర్వసభ్య సమావేశం ఈనెల 18వ తేదిన నిర్వహించనున్నట్లు ఎంపిడివో వెంగన్న సోమవారం తెలిపారు.మండల అధ్యక్షులు బుగ్గన నాగభూషణంరెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశంలో వ్యవసాయం,గృహనిర్మాణం,శిశుమతా సంరక్షణలతోపాటు వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పనితీరు పై సమీక్షించడం జరుగుతుందన్నారు.అనంతరం భవిష్యత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను చర్చించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశానికి మండలంలోని మండల ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులు,సర్పంచ్‌లు,ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## దేశానికి దిశను నిర్దేశించిన జవహర్‌లాల్ నెహ్రూ

**కోవెలకుంట్ల, నవంబరు 14,ప్రభాతవార్త :** మన బారత దేశ తొలిప్రదానికి పండిత జవహర్‌లాల్ నెహ్రు దేశానికి దిశను నిర్దేశించారని మేజరు పంచాయితీ ఉపసర్పంచే జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. బాలల దినోత్సవమును పురస్కరించుకుని స్థానిక గ్రామపంచాయితీలో ఈఓ బాలంజనేయులతో కలిసి నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి అయన చేసిన సేవలను కొనియాడారు.

**బాలలంటే అయనకు ప్రాణము :** బాలబాలికలంటే నెహ్రుకు పంచప్రాణమని వికాస్ పబ్లిక్ స్కూలు కరస్పాడెంట్ వినోద్ అన్నారు. సోమవారము బాలల దినోత్సవమును పురస్కరించుకుని నెహ్రు చిత్రపటానిక పూలమాల వేశారు.అనంతరము యంఈఓ తిమ్మారెడ్డిని శాలువ కప్పి సన్మానించారు.అలాగే స్థానిక సప్తగిరి పాఠశాల యందు కరస్పాడెంట్ నాగేశ్వరరెడ్డి,చిదానంద పాఠశాల యందు కరస్పాడెంట్ గురుస్వామి, ప్రగతి పబ్లిక్ స్కూలు నందు కరస్పాడెంట్ యస్ఎ గఫూరు నేతృత్వంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఆదోనిటౌన్, నవంబర్14, ప్రభాతవార్త ;** అక్షరశ్రీ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ క్రీడలు, ఆటల పాటల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు షీల్డ్స్, మెడల్స్, సర్టిఫికెట్స్ బహుమతులను పాఠశాల డైరెక్టర్ మేఘనాథ్‌రెడ్డి అందించారు. ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, ఖోఖో, త్రోబాల్, క్రికెట్, కబడ్డీ, 100 మీ. పరుగు పందెం లాంటి క్రీడలను నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయులు పాషావలి, మస్తాన్‌వలీ,లక్ష్మికాంత్‌లకు పాఠశాల డైరెక్టర్ మేఘనాథ్‌రెడ్డి అభినందించారు. పాఠశాల స్థాయిలో చదువులతో పాటు క్రీడలు, ఆటలు పట్ల అభిరుచి, ఆసక్తి పెంపొందించడానికి అక్షరశ్రీ ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా ఎప్పటికప్పుడు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం మాజీ ప్రధానమంత్రి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నెహ్రూ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు భూ పంపిణీ చేయాలి

**ఓర్వకల్, నవంబర్14, ప్రభాతవార్త ;** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సాగు చేసుకుంట్ను పేదలకు భూ పంపిణీ చేసి రెండో విడత జగనన్నకాలనీలను ఏర్పాటు చేసి పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు మంజూరు చేయాలని ఓర్వకల్ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి.నాగన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చాంద్‌బాషా, రైతుసంఘం మండల అధ్యక్షులు చంద్రబాబునాయుడు మాట్లాడుతూ నూటికి 50 శాతం ఉన్న వ్యవసాయ కార్మికులకు స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు అవుతున్నా నేటికీ పక్కా ఇల్లు సెంటు భూమి లేకుండా రెక్కల కష్టం మీదనే ఆధారపడి జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండో విడత జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించాలని, అదేవిధంగా దళితులు బడుగు, బలహీనవర్గాల ప్రజలు యేళ్ల తరబడి ప్రభుత్వ భూములను సాగు చేస్తూ ఉనానరని, వారికి ఇప్పటికీ ఎలంటి ఆధారాలు లేవన్నారు. వారందరినీ గుర్తించి పట్టా పాసు పుస్తకాలు మంజూరు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రజా సంఘాల కార్యాలయంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో మండల అధ్యక్ష కార్యదర్శులుగా చాంద్‌బాషా, బి.నాగన్న, ఉపాధ్యక్షులుగా శేషయ్య, నాగరాజు, సహాయ కార్యదర్శులుగా మల్లేష్, మల్లమ్మ, కమిటీ సభ్యులుగా కృష్ణుడు, లక్ష్మినారాయణ, సలాంబాషా, ఆనందరవి, రామస్వామి, శివకుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నాయకులు మాసంబాషా, ఆంజనేయులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలు ఓఈఈఈపై శిక్షణ

**జూపాడుబంగ్లా ,నవంబర్ 14 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ప్రాథమి ఆరోగ్యకేంద్రంలో సోమవారం ఆశా కార్యకర్తలకు (ఓఈఈఈ) నోరు, కంటికి,చెవికి, అత్యవసర వ్యాదులపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నోరు, కంటి,చెవిలకు సంబంధించిన, అత్యవసర వ్యాదులపై ఆశా కార్యకర్తలు స్క్రీనింగ్ , రెఫర్,ఫాలో–అప్ చేస్తూ ఆరోగ్య బృందానికి సహకరించాలని కోరారు. శిక్షణ అనంతరం ఓఈఈఈ శిక్షణ పుస్తకాలను ఆశా కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సభా, సిహెచ్‌ఓ వాహబ్, హెల్త్‌సూపర్‌వైజర్లు రాముడు,విజయలక్ష్మమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి బావితరాల పౌరులు

**దేవనకొండ,నవంబరు 14,ప్రభాతవార్త :** నేటి బాలలే రేపటి బావి భారత పౌరులని ఎంపిడిఓ గౌరీదేవి,అంగన్‌వాడి సూపర్‌వైజర్ సుమిత్రమ్మలు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన 4వ అంగన్‌వాడి కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యాబ్యాసాన్ని అభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయపు సీనియర్ అసిస్టెంట్ రఘురామిరెడ్డి,అంగన్‌వాడి టీచర్లు జ్యోతి,సరస్వతి, వెంకటలక్ష్మి,ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌దే

**ఆస్పరి,నవంబరు 14,ప్రభాతవార్త :** పేదవాడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైకాపా మండల కన్వీనర్ పెద్దయ్య,మాజీ కన్వీనర్ రామాంజనేయులు,జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర,సింగిల్‌విండో చైర్మన్ గోవర్ధన్‌లు అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్దెఇళ్లలో ఉంటున్న వారి సొంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్‌దేనని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరి సొంతింటి కల సాకారంచేయడానికే జగనన్న కాలనీలను ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. చంద్రబాబునాయుడు దత్తపుత్రుడు అయిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జగనన్న కాలనీలపై అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. సొంతింటి కల నెరవేరిందని లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తుంటే దత్తపుత్రుడు అసంతృప్తిగా మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఒక్కో పంచాయతీకి 20ఇళ్లు మంజూరైతే నేడు ప్రభుత్వం కాలనీలనే నిర్మిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కోకన్వీనర్ పురుషోత్తమ్‌రెడ్డి,నాయకులు తిమ్మప్ప,ప్రకాష్,సొసైటీ డైరెక్టర్ కుక్కల రంగన్న,వేణుగోపాల్‌లు పాల్గొన్నారు.

## దేవనకొండ మండల వైద్యాధికారిగా ఆర్ విజయభాస్కర్

**దేవనకొండ,నవంబరు 14,ప్రభాతవార్త :** దేవనకొండ మండల వైద్యాధికారిగా ఆర్ విజయభాస్కర్ సోమవారం పదవీ భద్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న వైద్యాధికారి రమేష్ పిజీ చేయడానికి వెళ్లడంతో ఆయన స్థానంలో వైద్యాధికారిగా విజయభాస్కర్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధుల్లో చేరాడు. అలాగే డాక్టర్ కృష్ణప్రసాద్ అనారోగ్యం కారణంగా సెలవుల్లో ఉండడంతో ఆయన స్థానంలో డిప్యుటేషన్‌పై డాక్టర్ రేష్మను ఉన్నతాధికారులు నియమించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి విజయభాస్కర్,మండల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి మంచి వైద్యసేవలు అందిస్తామని ప్రభాతవార్తకు తెలిపారు.

## నేటి బాలలు..రేపటి పౌరులుగా ఎదగాలి..

**– ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున**

**హొళగుంద,నవంబరు 14,ప్రభాతవార్త :** నేటి బాలలు..రేపటి పౌరులుగా ఎదగాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో మండల పరిధిలోని ఇంగళదహాలు గ్రామంలో బాలుర వసతి గృహం,ఎంపిపి పాఠశాల,అంగన్‌వాడి కేంద్రంలో భారత మొదటి ప్రధాని నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి ఆధురి శివుడు,పాఠశాల ఉపాధ్యాయులు త్రివేణి, నజీరుద్దీన్,అంగన్‌వాడి ఉపాధ్యాయులు,ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జునలు మాట్లాడుతూ నాడు జవహర్‌లాల్ నెహ్రూ ధనిక కుటుంబంలో పుట్టి కూడా దేశ స్వేచ్ఛ కోసం స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని పోరాడిన వ్యక్తి నెహ్రూ అన్నారు. ఆయన 1889లో అలహాబాద్‌లో జన్మించి ఉన్నత చదువులు చదివిన వ్యక్తి దేశ స్వాతంత్ర్యం అనంతరం మన దేశ మొదటి ప్రధానమంత్రిగా ఉండి రైతు సంక్షేమం కోసం ఎన్నో అనకట్టలు కూడా నిర్మించారన్నారు. ఆయనకు పిల్లలు అంటే ఇష్టమని పిల్లలతో కలిసి ఉండటం అంటే ఇష్టం అందుకే ఆయన జయంతి రోజున బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. కావున నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వీరేష్,ఎర్రిస్వామి,పాఠశాల కమిటీ సభ్యులు శ్రీకాంత్, సాదిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పందనకు స్పందించని అధికారులు

**మద్దికెర,నవంబరు 14,ప్రభాతవార్త :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి స్పందన కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు స్పందించడం లేదు. వివరాల్లోకి వెళితే తహశీల్దార్ కార్యాలయం నందు ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి కొందరు అధికారులు వచ్చి సంతకం చేసి వెళ్లిపోగా మరికొందరు రాకుండ ఉండడం గమనార్హం. ప్రజలు వారి యొక్క విన్నపాలు సమర్పించడానికి వివిధ శాఖల అధికారులు ఇక్కడే ఉంటారని రాగా తీరా అధికారులు లేనిది చూసి కంగుతిన్నారు. ఇక్కడే ఈ విధంగా ఉంటే గ్రామ సచివాలయాల్లో చేపడుతున్నటువంటి స్పందన కార్యక్రమం ఏ విధంగా ఉంటుందో ఇట్టే అర్థమవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించిన పంచాయతీ చైర్మన్

**బేతంచెర్ల, నవంబర్14, ప్రభాతవార్త:** బాలల దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాలను సోమవారం నగర పంచాయతీ చైర్మన్ సి. హెచ్. చలంరెడ్డి, వైసీపీ నాయకుడు గూని నాగరాజులు ప్రారంభించారు.గ్రంథాలయాధికారి ఈ.మధుశేఖర్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20వ తేది వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.చలంరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు నాటి నుండి విజ్ఞానానికి భాండాగారాలుగా నిలుస్తు వస్తున్నాయన్నారు.విద్యార్థులు పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంచుకుని విజ్ఞానాన్ని నేటి పరిస్థితులకు అనుగుణంగా పెంపొదించుకోవాలని ఆయన కోరారు. ముందుగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బాలల దినోత్సవం

**బేతంచెర్ల, నవంబర్14, ప్రభాతవార్త:** దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆయా పాఠశాలల్లోని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు,దేశ నాయకుల వేషధారణలు వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.విద్యార్థిని,విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను చూపరులను ఆకట్టుకున్నాయి.ఆయా కార్యక్రమాల్లో పాఠశాల నిర్వాహకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**గోనెగండ్ల నవంబరు 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నమరివీడులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భారతదేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ్లానాయక్,మన్సూర్,నరసింహా లు మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన అమూల్యమైన వరం బాల్యం, పులతోటలో పరిమళించే పువ్వులు పిల్లలు అలాంటి వారికి పూల కన్నా జాగ్రత్తగా చూసుకోవాలని సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవం జరుపుకుంటారు.అలాగే మన దేశంలోను ప్రతి సంవత్సరం నవంబరు 14 వ తేదీన నెహ్రూ, పిల్లలకు మధ్య ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ బాలల దినోత్సవం జరుపుకుంటామని వారు తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశాన్ని రూపొందించడంలో పిల్లలు కీలక పాత్ర పోషిస్తారని, వారికి విద్యాహక్కు కల్పించాలని విశ్వసించారు.నేటి పిల్లలు రేపటి భారతదేశాన్ని తయారు చేస్తారు.మనం పెంచే విధానం దేశ భావిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు.ఆధునిక భారతదేశం ఎలా ఉండాలనే దానిపై జవహర్‌లాల్ నెహ్రూకు స్పష్టమైన దృష్టి ఉంది. ఇందుకోసం పిల్లలను తయారు చేయాలని,వారే దేశానికి భవిష్యత్ అని నమ్మారని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సాహెరాబాను,వేణుగోపాల్, విజయ్‌కుమార్, రామచంద్ర, నరసింహ్,ఇబ్రహీం,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఆదోనిటౌన్, నవంబర్14, ప్రభాతవార్త ;** మాజీ ప్రధానమంత్రి నెహ్రూ జయంతి వేడుకలను పట్టణంలోని ఆయా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక ఆర్‌ఆర్ లేబర్ మున్సిపల్ పాఠశాలలో హెచ్‌ఎం రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఆటల పోటీలు, ప్రసంగం, వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించడం జరిగిందన్నారు. పిల్లలంటే నెహ్రూకు ఎంతో ఇష్టమని, గులాబీలన్నా అంతే ఇష్టమని, పిల్లలు దేశ భవిష్యత్‌కు ప్రధాన పునాది అని చెప్పారు. పంచవర్ష ప్రణాళికలు ఆయన పాలనా కాలంలోనే ప్రారంభమయ్యాయని చెప్పారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరు నెహ్రూ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు గురురాజ, అబిదా, ఇందిరా, శ్రావణి, లక్ష్మి, రామకృష్ణ, మహారాజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తకపఠనం అలవర్చుకోవాలి

**నంద్యాల హాస్పటల్, నవంబరు 14, ప్రభాతవార్త:** మంచి పుస్తకాన్ని కొనుక్కొని చదివితే గొప్ప స్నేహితున్ని తెచ్చుకున్నంత అనుభూతి కలుగుతుందని జిల్లా గ్రంథాలయ అధికారి రాధబాయి తెలిపారు. సోమవారం జిల్లా గ్రంథాలయ శాఖలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను రైతుసంఘం ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీహరి ప్రారంభించారు. బాలల దినోత్సవం కూడ గ్రంథాలయంలో నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14 నుంచి నవంబరు 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15న పుస్తకప్రదర్శన, మాదకద్రవ్యాలపై అవగాహన, 16న గ్రంథాలయ ఉద్యమ నాయకులను స్మరించుకుంటూ, 17న కవిసమ్మేళనం సెమినార్‌లు రచయితల సందేశాలు 18న పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ క్రీడల పోటీలు, 19న దిశ చట్టం మహిళా సాధికారతపై చర్చ, 20న డిజిటల్ గ్రంథాలయలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క విద్యార్థి చదువు మధ్యలో అగిపోకూడదని, ఆర్థికంగా ఇబ్బందిపడకూడదని, అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాలు విద్యార్థులకు అందిస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారుకోరారు. కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేశారు. సమావేశంలో టీచర్ శివలక్ష్మి, రికార్డు అసిస్టెంటు శ్రీదర్, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**కోడుమూరు, నవంబర్ 14 (ప్రభాతవార్త) :** కోడుమూరు మండలంలోని ఆయా ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలలో సోమవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత తొలి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ 133వ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న బాలల దినోత్సవ వేడుకలు అన్ని చోట్ల ఘనంగా జరిగాయి. స్థానిక గ్రంథాలయ శాఖ కార్యాలయంలో ఎంఇవో అనంతయ్య 55వ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అదే విధంగా స్థానిక నాగార్జున విద్యానికేతన్ విద్యా సంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఎంఇవో అనంతయ్య, మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్, మండల ఉద్యానవన శాఖ అధికారి మదన్ మోహన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు జవహార్ లాల్ నెహ్రూ భారత ప్రభుత్వ ఏర్పాటుకు చేసిన త్యాగాల గురించి కొనియాడారు. బాల్య జీవితంలో ఉన్న విదాయర్థులు చదువుల్లో రాణిస్తే బావితరాలల్లో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోధించ గలరని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల డైరెక్టర్స్ ఎద్దుల సూర్యారెడ్డి,నాగార్జున యాదవ్,ఉపాధ్యా బృందం పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

**ఓర్వకల్, నవంబర్14, ప్రభాతవార్త ;** గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, ప్రతిఒక్కరు గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి హనుమేనాయక్ కోరారు. ఈ మేరకు గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయాధికారి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యరకమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలో జవహార్‌లాల్ నెహ్రూ చురుకుగా పాల్గొనేవారు. యువకులను బాగా ప్రోత్సహించేవారు. సంపూర్ణ స్వరాజ్యమే తన లక్ష్యమని నెహ్రూ స్పష్టం చేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. ఈ కార్యక్రమంలో నన్నూరు–01 పంచాయతీ కార్యదర్శి వై.ప్రభాకర్, అన్వర్ ఆలీ, ఎద్దుల గోపాల్‌రెడ్డి, నాగేశ్వరరావు, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల అన్నదానమునకు విరాళం

**కోవెలకుంట్ల,నవంబరు 14,ప్రభాతవార్త :** అయ్యప్పస్వామి మాల వేసుకున్న స్వాములకు మూడు భిక్షలతో పాటు రూ 20000విరాళమును మాజీ మర్కెట్ యాడు చైర్మన్ గడ్డం.నాగేశ్వరరెడ్డి గురుస్వామికి అందించారు.కోవెలకుంట్ల పట్టణంలో అయ్యప్ప మాల వేసుకున్న భక్తులు సుమారు 200మందికి పైగా ఉన్నారు. వీరందరికి రెండు పూటల భిక్ష ఏర్పాట్లు బారముగా మారుతున్న తరుణంలో మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డం.నాగేశ్వరరెడ్డి వార ంలో మూడు రోజులు తన సొంత నిదులతో భిక్ష ఏర్పాటు చేస్తున్నారు.అయితే ఇంకా పరిస్థితిని చక్కబెట్టేందుకు స్వాములకు బిక్ష కొరకు రూ 20000నగదును గురుస్వామి అయిన అన్నదాత ట్రేడర్సు మురళీకృష్ణకు అందించారు. ఈ మార్కెట యాడు చైర్మన్ లాగా మరింత కొందరు స్వాములు బిక్షకు సహకరిస్తారని అశిద్దాం.

## పేదలకు పక్కా గృహాలు అందిచడమే జగన్ లక్ష్యం

**ఎమ్మిగనూరు. నవంబర్ 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన మాటా ప్రకారం ప్రతి పేదవాడికి పక్కా గృహాలు అందిచడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం అని వైసీపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే స్వగృహం నందు విలేకర్ల సమావేశాని ఏర్పటుచేశారు. ఈసందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ అక్కా చెల్లెళ్లకు రూ 1రూపాయకే రిజిస్ట్రేషన్‌చేసి ఇంటి పత్రాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని దాదాపు రాష్టంలో 30.25 లక్షల ఇళ్ళ పట్టాలు ఇచ్చారని జగన్ చేస్తున్న పథకాలును ప్రతిపక్షలు ఓర్వలేక జగన్ కాలనీలు ఫాల్స్ అని చెప్పడం అవివేకమాన్నరు. బిజేపి, జనసేన, టిడిపి పార్టీ నాయకులు వస్తే బోడబండ గ్రామంలో ఉన్న జగనన్న కాలనీలో వెలసిన ఇళ్లు వారికి దర్శనమిస్తాయిన్నారు.మునిసిపల్ వైస్‌చైర్మన్ నజీర్ అహ్మద్, బుట్టారంగయ్య, రియాజ్‌లు పాల్గొన్నారు.

## విజయవంతం చేయండి

**నందికొట్కూరు,నవంబర్ 14,ప్రభాతవార్త:** ఈ నెల 17 నుండి 18 వరకు జరిగే ఏ.పి. సి.యం. ప్రైజ్ మనీ టోర్నీని విజయవంతం చేయాలని యం.పి.పి. మురళీక్రిష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్తానిక రెవెన్యూ కార్యాలయంలో జగనన్న క్రీడా సంభరాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కారించుకొని రాష్ట్ర వ్యాప్తంగా రూ.50 లక్షల ప్రైజ్‌మనీతో పురుషులకు మరియు మహిళలకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. నియోజకవర్గస్థాయిలో ఎంపిక అయిన వారు జిల్లా స్థాయిలో, జిల్లా స్థాయిలో ఎంపిక అయిన వారు రాష్ట్ర స్థాయి క్రీడలలో జట్టుగా పాల్గొన వచ్చునని వారు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రధమ, ధ్వితీయ స్థానం సాధించిన మరియు సెమీస్, క్వార్టర్ ఫైన్స్ వరకు చేరిన జట్లకు వచ్చే నెల 21వ తేదీన నగదు బహుమతి అందజేయబడుతుందని వారు తెలిపారు. ఈ జగనన్న క్రీడా సంభరాలను ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు అందరు కలిసి విజయంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం సి.యం.ప్రైజ్‌మనీ టోర్నమెంట్ బ్రోచర్ మరియు పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, యం.పి.డి.ఓ. శోభారాణి, యం.ఇ.ఓ. ఫైజున్నిసాబేగ, కౌన్సిలర్లు లాలు రమేష్, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**వెలుగోడు,నవంబర్ 14,ప్రభాతవార్త:** పట్టణంలోని మదర్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా మాజీ ప్రధాని చాచా నెహ్రు జయంతి పురస్కారించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం చిన్నారులకు వ్యాసరచన పోటీలు, వక్తృపు పోటీలు, నిర్వహించారు. చిన్నారులకు స్వాతంత్రం కోసం నెహ్రు చేసిన పోరాటాలను వివరించారు. విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు దత్తపుత్రుడు పవన్

**– వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ**

**చిప్పగిరి,నవంబరు 14,ప్రభాతవార్త:** చంద్రబాబు చెప్పింది చేసే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చంద్రబాబుకు పవన్ దత్తపుత్రుడు అని చిప్పగిరి వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ అన్నారు. సోమవారం గుమ్మనూరులో వారి స్వగృహంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ చంద్రబాబు దర్శకత్వంలో నడవకుండా అతని సొంత అజెండాతో నడుచుకుంటూపోతే ప్రజల్లో కొంతైనా అతని పార్టీకి ఆదరణ ఉండేదన్నారు. సినిమాలలో మాదిరి రోజుకొక డైలాగు చెప్పుకుంటూపోతే ప్రజలే తిరగబడుతున్నారన్నారు. హైదరాబాద్ నుండి రావడం ఒక రెండు సినిమా డైలాగులు మాట్లాడి కార్యకర్తలను రెచ్చగొట్టి కార్యకర్తలకు ఎటువంటి సమస్యలు వచ్చినా కూడా పట్టించుకోకుండ హైదరాబాద్‌కి వెళ్లిపోతా అనే ధోరణి కనబడుతుందన్నారు. 2014–19కాలంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు పేదలకు ఇళ్లు కట్టివ్వాలనే ఆలోచన ఎప్పుడైనా వచ్చిందా,వైసిపి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి జగనన్న ఇళ్లులేని వారందరికి ఇళ్లు కట్టిస్తుంటే నీకు ఎందుకు కడుపులో మంట అని సూటిగా అడుగుతున్నానన్నారు.2014లో జరిగిన ఎన్నికల్లో టిడిపితో కలిసి పయనం చేసిన జనసేన పార్టీ నాయకులు వారు ఇచ్చిన 650వాగ్దానాలు అమలు ఎందుకు చేయలేకపోయారో చంద్రబాబు ఎందుకు అడగలేదన్నారు. తమ వైసిపి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అమలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేస్తాం

**ఆలూరు,నవంబరు 14,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేద్దామని ఆదోని మాజీ ఎమ్మెల్యే కొంకా మీనాక్షినాయుడు,కమ్మసంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రావు,మాజీ తెదేపా ఇంచార్జ్‌లు వైకుంఠం మల్లికార్జునచౌదరి,వైకుంఠం ప్రసాద్ చౌదరిలు అన్నారు. సోమవారం పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్‌హాలు ఆలూరు నియోజకవర్గ కార్తీక వనభోజన ఆత్మీయ సమావేశ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ కమ్మవర్గానికి చెందిన దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు రాష్ట్రాల్లో,ఢిల్లీ రాజకీయాల్లో రాణించి ఎందరికో రాజకీయ బిక్ష పెట్టారన్నారు. తెలుగుతేజాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మహానీయుడు ఎన్‌టిఆర్ అన్నారు. తెదేపాను అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతిఒక్కరు కంకణం కట్టుకోవాలని సూచించారు. పార్టీలకు అతీతంగా కమ్మకులస్తులు వన భోజన కార్యక్రమానికి వచ్చిన వారందరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి కర్ణాటక రాష్ట్రాల కమ్మసంఘం నేతలు బెజవాడ రామకృష్ణ,అనూప్‌కుమార్,బళ్లారి రామప్ప,బళ్లారి మేయర్ రాజేశ్వరి,వైకుంఠం జ్యోతి,హొళగుంద ఉషా ఎంటర్‌ప్రైజెస్ ప్రొపరేటర్ రమేష్,మాజీ జడ్‌పిటిసి మీనాక్షినాయుడు,మాజీ ఎంపిపి భీమలింగప్ప,ఉమాపతినాయుడు,అరకట్ల నవీన్‌కిషోర్, జనార్ధన్‌నాయుడు, కృష్ణమనాయుడు, నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో బాలల దినోత్సవం

**పత్తికొండ,నవంబరు 14,ప్రభాతవార్త :** పట్టణంలోని అంగన్‌వాడి కేంద్రం 7వ సెంటర్‌లో సిడిపిఓ సావిత్రి,సూపర్‌వైజర్ సౌభాగ్యల ఆద్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారుల చేత కేక్‌కట్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూకు చిన్నపిల్లలంటే ఎంతో ఇష్టమన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రతిఒక్కరు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అలాగే అంగన్‌వాడి టీచర్లు చిన్నారులకు మంచి విద్యాభోదన చేయాలన్నారు. అలాగే స్థానిక శాంతిటాలెంట్ హైస్కూల్ నెహ్రూ జయంతి సందర్భంగా అరసం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ,పాఠశాల కరస్పాండెంట్ విజయలక్ష్మిలు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి బాలల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో 1వ,3వ,7వ,8వ,9వ,11వ,13వ,18వ,20వ అంగన్‌వాడి టీచర్లు ఆశా,కృపమ్మ,షాజాహాన్,జ్యోతి, సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం చంద్రబాబు విజయవంతం చేయండి

**– టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి**

**తుగ్గలి,నవంబరు 14,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ సిఎం చంద్రబాబునాయుడు పత్తికొండ పర్యటనను పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆద్వర్యంలో టిడిపి పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరిలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ ఈ నెల 16న మాజీ సిఎం చంద్రబాబు పత్తికొండకు రానుండడంతో టిడిపి నాయకులు,అభిమానులు,కార్యకర్తలు పెద్దఎత్తున పత్తికొండకు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరించండి

### - అధికారులకు సూచించిన ఎంఎల్ఏ



వేంపెంటలో గడపగడపకు మనప్రభుత్వానికి విశేషస్పందన

**పాములపాడురూరల్,నవంబరు14,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేంపెంటగ్రామంలో సోమవారం జరిగిన గడపగడపకు మనప్రభుత్వ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషస్పందన లభించింది.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్‌కు గ్రామప్రజలు ఘనస్వాగతం పలికారు.వేంపెంట గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకొన్నారు.ఎంఎల్ఏ మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరికి సంక్షేమపథకాలను అందించాలన్న ఉద్దేశ్యంతో వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామసచివాలయ ద్వారా పరిపాలన వికేంద్రికరణ చేపట్టి రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి సుపరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు.మండలాధికారులు గ్రామాల్లో పర్యటించి గ్రామీణప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిడివో శివనాగలీలా,ఇంచార్జ్ తహసిల్దార్ షహనాజ్,వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ రామసుబ్బయ్య,వైకాపా నాయకులు నెమలి వెంకటరమణారెడ్డి,గంటా రమేష్,ఏసురత్నం,సర్పంచ్ మాణిక్యమ్మ,సింగిల్ విండో చైర్మన్ రమణారెడ్డి కో-ఆప్టెడ్ మెంబరు ముర్తుజావలి,రామలింగేశ్వరరెడ్డి,శివలింగం,విద్యాకమిటి చైర్మన్ షేక్‌షావలి పాల్గొన్నారు.

## అదర్శపాఠశాలలో ఘనంగా బాలలదినోత్సవం

**పగిద్యాల, నవంబరు 14,ప్రభాతవార్త :** పగిద్యాల అదర్శపాఠశాలలో సోమవారం ఘనంగా బాలల దినోత్సవం జరిగింది. ప్రథమ ప్రధానికి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంఇఓ సుభాన్, ప్రిన్సిపాల్ సుజన, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుజన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటిసి దివ్య మాట్లాడుతూ చాచా నె హ్రూకు చిన్నపిల్లలంటే చాలా ఇష్టమన్నారు. మొక్కైవంగునది మానై వంగునాఅన్ననానుడి లేకపోలేదనీ, కావున చిన్ననాటి నుండి విద్యార్థులు క్రమశిక్షణ నేర్చుకోవాలన్నారు. అదర్శపాఠశాల ఏర్పాటు కోసం చాలా కష్టపడటం జరిగిందనీ మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి అన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనీ అన్నారు. ఎంఇఓ సుభాన్, ప్రిన్సిపాల్ సుజన, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, కిరణ్మయి తదితరులు ప్రసంగించారు. విద్యార్థినీల సా ంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. బాలదినోత్సవం సందర్భంగా నిర్వహించిన అటలపోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**గ్రంథాలయంలో :** గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అధ్వర్యంలో బాలల దిన్సోవం నిర్వహించారు.

**జెడ్పీపాఠశాలల్లో :** అదేవిధంగా స్థానిక జెడ్పీపాఠశాలలో హెచ్ఎం మధుసూధనరావు, పాలమర్రి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం శంషూర్‌ఖాన్ అధ్వర్యంలో, బాలల దినోత్సవం నిర్వహించారు. మండలంలోని ప్రాతకోట జెడ్పీపాఠశాల హెచ్ఎం తైమూర్‌భాష, ముచ్చుమర్రి జెడ్పీపాఠశాల హెచ్ఎం కౌశల్య, నెహ్రూనగర్ జెడ్పీ పాఠశాలలో హెచ్ఎం చంద్రశేఖర్ అధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు.మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఘనంగా బాలల దిన్సోవం నిర్వహించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అకట్టుకున్నాయి.

## వేరుశనగ పంటలో పొలంబడి కార్యక్రమం

**హొళగుంద,నవంబరు 14,ప్రభాతవార్త :** ఆర్డిప్,రిలయన్స్ ఫౌండేషన్,ఎపిసిఎన్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో బోయ మల్లయ్య పొలంలో వేరుశనగ పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించినట్లు ఆర్డిప్ సంస్థ నాగరాజు,ఎంటి నాగేష్,సురేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ అనుకూల వ్యవసాయ పద్దతులలో భాగంగా గత నెల క్రితం దక్కులు,విత్తనశుద్ధి,రక్షక పంటలు ఏరా పంటలు సస్యరక్షణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కేవలం సుస్థిర వ్యవసాయ పద్ధతుల ద్వారా మాత్రమే వేరుశనగను పండించడం జరుగుతుందని తెలిపారు. రైతులు పంటకు వచ్చే తెగుళ్లు,పురుగులను ముందుగా గుర్తించి వాటి నివారణ కొరకు ప్రకృతి వ్యవసాయ పద్దతిలో కాశయాలను తయారు చేసుకునేలా రైతులను చైతన్యం చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిసిఎన్ఎఫ్ స్టాఫ్,రైతులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆస్పరి,నవంబరు 14,ప్రభాతవార్త :** గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలని నిరుద్యోగ యువత,విద్యార్థులు ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు,సింగిల్‌విండో చైర్మన్ కట్టెల గోవర్ధన్‌లు అన్నారు. సోమవారం స్థానిక గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో 55వ గ్రంధాలయ వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా నెహ్రూ, గ్రంధాలయ పితామహుడు గాడుచెర్ల సర్వోత్తమరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటు వైద్య,విజ్ఞాన,వినోదం,మనో వికాసానికి గ్రంధాలయాలు ప్రధాన కేంద్రాలుగా నిలుస్తాయన్నారు. ఒకమంచి పుస్తకం చదవడం ద్వార అనేక మహోన్నత ఆలోచనలకు అంకురార్పణ చేయొచ్చన్నారు. ప్రభుత్వంలో త్వరలో ప్రతిసచివాలయ కేంద్రంలో డిజిటల్ గ్రంధాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతిమూర్తి,సొసైటీ సిఈఓ అశోక్‌నాయుడు,తిమ్మప్ప,ప్రకాష్,రంగన్న,అలీభాషా,నరసింహులు,కృష్ణారెడ్డి, అంజి,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గ్రంధాలయ వారోత్సవాలు

**చిప్పగిరి,నవంబరు 14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరిలోని గ్రంధాలయంలో సోమవారం జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు గ్రంధాలయ అధికారి అబ్దుల్ రసూల్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు మరియు 55వ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. వారోత్సవాల్లో భాగంగా సోమవారం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15న పుస్తక ప్రదర్శన,16న గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు స్మరించుకొనుట,17న చిత్రలేఖనం,18న వ్యాసరచన పోటీలు,19న దిశాచట్టం మహిళ సాధికారతపై చర్చ,20న గ్రంధాలయాలపై అవగాహన సామూహిక స్వీయ పఠనంతో వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందచేస్తామన్నారు.

## వాలంటీర్లు సక్రమంగా విధులు నిర్వహించకపోతే తొలగిస్తాం

**:-వాలంటీర్లను హెచ్చరించిన ఎంఎల్ఏ**

**:-వి.తిమ్మాపురంలో గడప-గడపకు మన ప్రభుత్వం**



వాలంటీర్లను హెచ్చరిస్తున్న ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి

**వి.తిమ్మాపుర (మంత్రాలయం),నవంబర్ 14,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని వాలంటీర్లు సక్రమంగా విధులు నిర్వహించకుండా,విధులపట్లనిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తప్పకుండా అలాంటి వాలంటీర్లను తొలగిస్తామని వైసిపి జిల్లా అధ్యక్షులు,ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని వి.తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ వి.తిమ్మాపురం గ్రామంలో కొంతమంది వాలంటీర్లు సక్రమంగా విధులు నిర్వహించడం లేదంటూ ఆరోపణలు వచ్చినట్లు తెలిపారు.కాబట్టి ఇప్పటికైనా వాలంటీర్లు విధులు సక్రమంగా నిర్వహించాలని కోరారు.అంతకుముందు గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఎంఎల్ఏకు,యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డికి గ్రామ వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,ఎస్ఐ కిరణ్,సర్పంచ్ వీరారెడ్డి,వైసిపి సీనియర్ నాయకులు రామలింగారెడ్డి, ఎంపిడిఓ ప్రభావతి,పిఆర్ఏఈ నరసింహులు,ట్రాన్స్కో ఏఈగోవిందు, ఇంఛార్జ్ ఆర్ఐ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం

**- నూతనంగా రూ.20లక్షలతో సీసీ రోడ్లు,రూ.9లక్షలతో 11కెవి విద్యుత్ లైన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

**- రామకృష్ణాపురం ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, నవంబర్14,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం పలుకూరు గ్రామ 3వ సచివాలయం పరిధిలో గల రామకృష్ణాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్వహించారు.ముందుగా గ్రామంలోని నూతనంగా నిర్మించినటువంటి రూ.20లక్షలతో సీసీ రోడ్డు, రూ.9లక్షలతో 11కెవి విద్యుత్ లైన్‌ను ఆధునీకరణచేసిన పనులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు.జగనన్న అధికారం చేపట్టి మూడు సంవత్సరాల కాలంలో పాదయాత్రలో ఇచ్చినటువంటి హామీల్లో భాగంగా అర్హులైన ప్రతి ఇంటికి జగనన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల మధ్య బాలల దినోత్సవాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఘనంగా జరుపుకున్నారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన వలంటీర్‌కు ప్రమాదం వల్ల తనకు కాలు విరిగి చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే తన వంతుగా రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించి మనవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎక్కడికి వెళ్లినా కూడా ప్రజల నుంచి అనుహ్య స్పందన లభిస్తుందని తమకు కూడా ప్రజల నుండి ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక వేదికలా ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ కె.లక్ష్మిదేవి, నాగేంద్ర,రవిప్రసాద్,గోపాల్‌రెడ్డి ,కేశవరావు,చంద్ర,పెద్దగోవిందు,బాలు,బలరాముడు, బాలకృష్ణ,బాలరాజు, బాలమద్దయ్య,బాలనరసింహుడు,రామనాయుడు,మహేంద్ర,మనోహర్,సంపగి మధు,జగదీష్,బి.మధు,తిమ్మ య్య,షేక్షావలి,మధుశేఖర్, వెంకటేశ్వర్లు ,ఎంపిడివో ఏ.శివరామయ్య,మండల అధికారుల,గ్రామ సచివాలయ సిబ్బంది,వలంటీర్లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవంబరు 25న జరిగే పార్లమెంట్ ముట్టడిని జయప్రదం చేయండి

**ఆలూరు,నవంబరు 14,ప్రభాతవార్త :** ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 25న జరిగే పార్లమెంట్ మార్చ్‌ను అధిక సంఖ్యలో విద్యార్థులు,యువకులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ మునిస్వామి,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మోహన్ నాయక్‌లు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల ఆవరణ నందు పార్లమెంట్ మార్చ్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మల్లికార్జున,ఈశ్వర్,అశోక్, కృష్ణ,నాగరాజు,ఏఐఎస్ఎఫ్ వీరాంజని,రాకేష్,దివాకర్,కేశవ,ఆది,గర్ల్స్ కన్వీనర్లు నందు,మమత, మానస,అంజలి,అంబికా,సంధ్య,అర్షిత,ఉమా,అభి తదితరులున్నారు.

## అక్రమ మద్యం బాటిళ్ల స్వాధీనం

**ఆదోనిటౌన్, నవంబర్14, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని ఇందిరానగర్‌లో సువార్త అనే మహిళ సోమవారం 96 ఓసీ డీలక్స్ విస్కీ మద్యం ప్యాకెట్లు కలిగి ఉండగా గుర్తించి, ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ తెలిపారు. అక్రమంగా మద్యం కలిగి ఉండడం చట్టరీత్యా నేరమన్నారు. సదరు మహిళపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా మద్యాన్ని కలిగి ఉన్నా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐ శివప్రసాద్, సిబ్బంది శ్రీనివాస్, సుధాకర్‌లు పాల్గొన్నారు.

## జాతీయ టిడిపి అధ్యక్షుడు పర్యటనను విజయవంతం చేద్దాం

**నందవరం, నవంబరు 14, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్న సందర్భంగా మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బి వి జయనాగేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ఈనెల 17వ తేదిన విజయవంతం చేయాలని నందవరం మండలలోని టిడిపి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచా ్చరు. సోమవారం మండల టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మిగనూరులో జరుగు జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పర్యటన ఈనెల 17న తేదిన ఎమ్మిగనూరు మండలంలోని కోటకల దగ్గర స్వాగతం పలికి బైక్ ర్యాలీగా వచ్చి ఎమ్మిగనూరు పట్టణానికి చేరుకుంటామన్నారు. అనంతరం ఎమ్మిగనూరు పట్టణంలో రోడ్ షో నిర్వహిస్తు సాయంత్రానికి తేరుబజార్‌కు చేరుకుంటారని తెలిపారు. బాదుడే బాదుడు బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై పర్యటన విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షులు ఈరన్నగౌడ్, కర్నూలు పార్లమెంటు ఉపాధ్యక్షులు మాదవరావ్ దేశాయ్, మండల కన్వీనర్ చిన్నరాముడు, మండల ఉపాధ్యక్షులు ఖాశీం వలి, మాజీ వైస్ ఎంపిపి రఘుమూర్తిస్వామి, మండల బిసిసెల్ అధ్యక్షులు గోపాల్, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాదిలి మండల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీసీ



విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెరూరల్, నవంబర్14,ప్రభాతవార్త:** మార్కాపురం నియోజకవర్గం పరిధిలోని పొదిలి మండల విస్తృతస్థాయి సమావేశంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టీడీపీ ఒంగోలు,నెల్లూరు పార్లమెంట్‌ల కో ఆర్డినేటర్,బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.ముందుగా బీసీ జనార్ధన్‌రెడ్డి అక్కడికి చేరుకోగానే పొదిలి మండల నాయకులు పూలమాలలతో,శాలువతో సత్కరించారు.అనంతరం పొదిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా వెరిఫికేషన్,బాదుడే బాదుడు కార్యక్రమం,సభ్యత్వ నమోదు కార్యక్రమాల గురించి చర్చించారు.తదనంతరం మార్కాపురం ఇన్‌చార్జ్ కందుల నారాయణరెడ్డి,బీసీ జనార్ధన్‌రెడ్డి కలిసి మండల నాయకులకు,కార్యకర్తలకు పార్టీ బలోపేతానికి,పార్టీ స్థితిగతుల గురించి ఈ సందర్భంగా చర్చించడం జరిగింది.

## కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించండి

**దేవనకొండ,నవంబరు 14,ప్రభాతవార్త :** గ్రామాల్లో కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించాలని ఆరోగ్య కేంద్రంలో నూతనంగా భాధ్యతలు స్వీకరించిన వైద్యులు డాక్టర్ విజయబాస్కర్,డాక్టర్ రేష్మలు సూచించారు. సోమవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైద్యసిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి 21రోజుల వరకు ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్త మరియు వాలంటరీలు సమన్వయం చేసుకుని రోజు 20ఇళ్లు చొప్పున సమగ్ర సర్వే నిర్వహించి కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. వైద్యం కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల వైద్యసిబ్బంది జగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు హనుమంతమ్మ,ఉమాభాయి, రామ్మోహన్,శ్రీధర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

**తుగ్గలి,నవంబరు 14,ప్రభాతవార్త :** నీట్ పరీక్షలను రాసి కర్నూలు విశ్వభారతి మెడికల్ కళాశాల నందు ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థి కడియాల రంజిత్‌కుమార్,విద్యార్థి తండ్రి కడియాల లక్ష్మన్నకు పెండేకల్ ఆర్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైకేల్ బాబు,సీనియర్ ఉపాధ్యాయులు శివశంకర్‌రెడ్డితో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందంచే బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థికి,విద్యార్థి తండ్రికి శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంపల్లి గ్రామానికి చెందిన రంజిత్‌కుమార్ పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ పాఠశాలలో 2017-18లో పదవ తరగతి పూర్తి చేసుకున్నారన్నారు. మన పూర్వపు విద్యార్థి ఎంబిబిఎస్ సీటు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి కడియాల రంజిత్‌కుమార్ కష్టపడి తన లక్ష్యాన్ని చేరుకుని విశ్వభారతి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు విద్యార్థి,విద్యార్థి తండ్రిని సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. దీంతో పలువురు ఉపాధ్యాయులు అతనిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంబిబిఎస్ సీటును సాధించిన రంజిత్‌కుమార్‌ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రామకొండ వెంకటేశ్వర్లు,కానిస్టేబుల్ కడియాల శ్రీనివాసులు,రామకొండ విఓఏ హరికృష్ణ,మీసేవా ఎం నరేష్,మారెళ్ల తలారి రాముడుతో పాటు పలువురు రంజిత్‌కుమార్‌ను అభినందించారు.

## కుష్టువ్యాధిపై అపోహలొద్దు - డాక్టర్ గంగాధర్

**జూపాడుబంగ్లా ,నవంబర్ 14 ప్రభాతవార్త :** వైద్యశాస్త్రం ఎంతో అభివృద్ధి చెందినా ఇంకా సమాజంలో కుష్టు వ్యాది గ్రస్థుల పట్ల నిరాదరణ కొనసాగుతూనే వుందని, ఈ వ్యాధిపై ఎలాంటి అపోహలొద్దని వైద్యాధికారి డాక్టర్ గంగాధర్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కుష్టువ్యాది గ్రస్థులను గుర్తించే కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్మంపై స్పర్శలేని రాగిరంగు మచ్చలు, చర్మం మీద కందిన మచ్చలు, రక్తస్రవంతో కూడిన గాయాలు,చెవులపై బొడిపెలు, పొడిబారిన, గట్టిబడిన చర్మం, అరికాళ్ళలో పుండ్లు, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, ముఖంపై ముడతలతో కూడిన చర్మం, కనుబొమ్మల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం, ప్రభావిత ప్రాంతాల్లో చెమట పట్టకపోవడం, పక్షవాతం, కండరాల బలహీనత,మోచేతివేళ్లు, కాలివేళ్లు చిన్నగా అవుట,పాదం మీద పుండ్లు తగ్గక పోవుట తదితర లక్షణాలు ఉంటాయన్నారు. ఆశా కార్యకర్తలు పై లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సబా మాట్లాడుతూ ఒక ఆశాకార్యకర్త, ఒక మగ వాలెంటీర్ కలిసి గృహ సందర్శన చేసి ఆ ఇంటిలో వారందరిని పరిశీలించాలన్నారు. ఆ కుటుంబంలో కుష్టువ్యాది లక్షణాల ఉన్న వారిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 15 వతేది నుండి వచ్చే నెల 5 తేది వరకు జరుగుతుందన్నారు. కావున ప్రజలందరు ఆశా కార్యకర్తలకు సహకరించాలని ఆమె కోరారు. అనంతరం కుష్టు వ్యాది నిర్మూలనపై ర్యాలీ నిర్వహించారు. సిహెచ్ఓ వాహబ్, ఆరోగ్య పర్యవేక్షకులు రాముడు, విజయలక్ష్మమ్మ, ఆరోగ్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెడ్పీ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు

**మిడుతూరు, నవంబర్14, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో భారత మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా జెడ్పీ పాఠశాల ఆవరణలో, గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు వేసిన వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే గ్రంథాలయంలో సోమవారం 55వ గ్రంథాలయం వారోత్సవాలను ఎంపీడీఓ జీఎంఎస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పరిమళ రవీంద్రనాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రధాని నెహ్రూను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.

## స్పందనలో అర్జీలను సానుకూల దృక్పథంతో సత్వరమే పరిష్కరించాలి : సబ్ కలెక్టర్



అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్

**ఆదోని రూరల్,నవంబరు 14, ప్రభాతవార్త :** స్పందనలో వచ్చిన అర్జీలను ఏ ఒక్కటీ తిరస్కరించకుండ సానుకూల దృక్పథంతో సత్వరమే పరిష్కరించాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మండల స్థాయి అధికారులకు ఆదేశించారు. సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అధికారులందరు స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజల అర్జీలను పరిష్కరించాలన్నారు. సాధ్యమైనంతవరకు సోమవారం వచ్చిన అర్జీలను శనివారంలోపు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వచ్చిన అర్జీలు ఎన్ని పరిష్కరించారో..ఇంకా ఎన్ని పరిష్కరించాలి..వంటి వివరాలను శనివారం సాయంత్రం లోపు నివేదిక ఉన్నతాధికారులకు పంపాలన్నారు. అనంతరం అర్జీదారుల సమస్యలను వినతిపత్రాల రూపంలో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ నూర్జహాన్,డిఎల్‌డిఓ రామలింగేశ్వరరెడ్డి,పరిపాలనాధికారి గోవింద్ సింగ్,అగ్రికల్చర్ ఏడిఎ గిరీష్, ఎస్‌డబ్ల్యూఓ సుధాకర్,డిప్యూటి డిఎంహెచ్ఓ సత్యవతి,ఆర్టీసి డిఎం మహమ్మద్ రఫీ,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ వేణుసూర్య,డిప్యూటీ తహశీల్దార్ రమాదేవి,ఆర్ఐ జయరాంరెడ్డి,సీనియర్ సహాయకులు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన విజయవంతం చేద్దాం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

**మహానంది, నవంబరు 14, ప్రభాతవార్త:** బాదుడే బాదుడు అనే కార్యక్రమంలో భాగంగా కర్నూలు పర్యటన వస్తున్న సందర్భంగా పర్యటన విజయవంతంచేయాలని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి కోరారు. ముందుగా శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లను దర్శించుకునేందుకు వచ్చారు. దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంకార మండపంలో ఆలయ ఇఓ కండువాతో సన్మానించి వేదపండితుల అశీర్వవచనం చేశారు. ఈకార్యక్రమంలో మహానంది మండల టిడిపి అధ్యక్షులు ఉల్లి మధు, ఆర్ఎస్ గాజులపల్లె అస్లాం బాష, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విఆర్ఓ శివలింగం ఆత్మహత్య



మృతిచెందిన విఆర్ఓ శివలింగం

**బండిఆత్మకూరు, నవంబరు 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బండిఆత్మకూరు గ్రామ సచివాలయం-2లో విఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న మీనిగే శివలింగం సోమవారం వేకువజామున సచివాలయం-1లో చీరెతో పంకానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కుటుంబ సభ్యులు పోలీసుల వివరాల మేరకు విఆర్ఓ శివలింగంకు ఎడమకాలు లేకపోవడంతో కృత్రిమకాలుతో జీవనం సాగించేవాడు ఆ క్రమంలో కృత్రిమకాలు వల్ల నొప్పి ఎక్కువకావడతో తట్టుకోలేక తమ ఇంటికి సమీపంలో ఉన్న సచివాలయం-1లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.

## పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీలు నిర్వహించిన డోన్ డీఎస్పీ



రికార్డులను తనిఖీ చేస్తున్న డోన్ డీఎస్పీ శ్రీనివాసులరెడ్డి

**బేతంచెర్ల,నవంబర్14,ప్రభాతవార్త:** డోన్ డీఎస్పీ శ్రీనివాసులరెడ్డి బేతంచెర్ల పోలీస్‌స్టేషన్‌లో సోమవారం వార్షిక తనిఖీలను నిర్వహించారు.ఈ సందర్భంగా గత మూడు సంవత్సరాలుగా నమోదైన కేసులు,వాటికి సంబంధించిన చార్జ్‌షీట్ వేయడంలో జరిగిన జాప్యం పై సీఐ ప్రీతమ్‌రెడ్డి,ఎస్ఐ శ్రీనివాసులును ఆరా తీశారు.అనంతరం స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు.విధుల నిర్వహణలో,రికార్డుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు సూచించారు.

## పిల్లలకు కష్టాలు తెలిసొచ్చేలా.. చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది

- క్రమశిక్షణకు మారుపేరుగా విద్యార్థులు జీవించాలి ; డీయస్పీ



మాజీ ప్రధాని నెహ్రూ జయంతి వేడుకల్లో పాల్గొన్న డీయస్పీ వినోద్‌కుమార్

**ఆదోనిలీగల్, నవంబర్14, ప్రభాతవార్త ;** కాలానుగుణంగా నేటి సమాజరీత్యా పిల్లలకు కష్టాలు అంటే ఏమో తెలిసొచ్చేలా చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఆదోని డీయస్పీ కె.ఎస్.వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని ఉరస్కరించుకుని సెయింట్ ఆంతోనీస్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ జాన్ డేవిడ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీయస్పీ మాట్లాడుతూ పాత జనరేషన్ ఓ విధమైన గౌరవం ఉండేదని, ప్రజలకు భక్తిభావన లాంటివి లభించేవన్నారు. సెల్‌ఫోన్‌ల ద్వారా విద్యార్థులు చెడిపోకుండా వాటి ద్వారా జ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కష్టపడి చదివి బంగారు భవిష్యత్‌ను చేరుకున్నప్పుడు విద్యార్థుల జీవితానికి అర్థం లభిస్తుందన్నారు. విజేతలకు డీయస్పీ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఇదేరోజున భారత పౌరుడు జవహార్‌లాల్ నెహ్రూ జయంతి కావడం అదృష్టంగా భావించాలన్నారు. అనంతరం ఫాదర్ జాన్ డేవిడ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలోపాఠవాల బృందం మారెన్న, కేశవయ్య, సిస్టర్‌లు భారతి, మేరీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు



బహుమతులను అందజేస్తున్న కాటసాని జయమ్మ,కాటసాని మేధాశ్రీరెడ్డి

**బనగానపల్లె, నవంబర్14,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ,వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి సతీమణి కాటసాని మేధాశ్రీరెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం బాలల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బాలికలకు దాదాపు రూ.1.50లక్షలు విలువచేసే ఆట వస్తువులను బహుమతిగా అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ మేం ఈ కార్య క్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు.నేటి బాలలే రేపటి పౌరులని వారికి చదువు అనే శక్తినిచ్చి పిల్లలకు చదువులతోపాటు ఆటలు కూడా ఎంతో ముఖ్యమని ఆటలతో ఆరోగ్యంగా ఉంటారని మన ప్రభుత్వం ఎల్లప్పుడు క్రీడాకారుల అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బాలికల కొరకు ఎన్నో పథకాలను తీసుకువచ్చారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ప్రతి ఆడబిడ్డకు మామయ్యలాగా ఎంతో కష్టపడుతున్నారని ఒక సైన్యంలా బాధ్యత వహించుకుంటూ పదవిలో ముందుకు సాగుతున్నారని అదే విధంగా దేశ స్వాతంత్ర్యం భారతదేశ ప్రజల స్వేచ్ఛ కోసం ఉద్యమించిన వ్యక్తి దేశ మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ బాలదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అయ్యప్పస్వాములకు వెల్దుర్తి సిఐ అన్నదానం ఏర్పాటు



**వెల్దుర్తి,నవంబర్14,ప్రభాతవార్త :** పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకొని అయ్యప్పస్వామి మాలాధారణ భక్తులకు మంగళవారం వెల్దుర్తి సర్కిల్ సిఐ యుగంధర్ కుటుంబసభ్యులతో కలిసి అన్నదానం ఏర్పాటుచేశారు. పూజాకార్యక్రమాల్లో ఆయన కుటుంబస మేతంగా హాజరై అయ్యప్పస్వామి పూజలో పాలొ ్గని అయ్యప్పస్వామి భక్తులకు పూజాసామాగ్రిని అందించారు. అనంతరం ఆయన బ్రహ్మగుండ క్షేత్రంలోని బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ నిర్వాహకులు సిఐకు తీర్థప్రసాదాలు అందించారు.

# ఎద్దుల బండిని ఢీకొన్న స్కూటర్ యువకుడు మృతి



**మాధవరం(మంత్రాలయం),నవంబర్14,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు.మాధవరం ఎస్ఐ దండగాల కిరణ్ తెలిపిన వివరాల మేరకు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన దీపక్ ప్రజాపత్(19) అనే యువకుడు వేకువజాము సమయంలో స్కూటర్‌పై మాధవరం గ్రామం మీదుగా మంత్రాలయానికి అతి వేగంతో వెళుతుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి రోడ్డుపై వెళుతున్న ఎద్దులబండిని వెనుక వైపునుండి బలంగా ఢీకొట్టాడు.ఈ సంఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.వివరాలు సేకరించి మృతి చెందిన యువకుని బంధువులకు సమాచారం అందించారు.యువకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మాధవరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రంధాలయం విద్యార్థులకు ఓ గుప్త నిధిలాంటిది -ఎస్సై



నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎస్సై

**నందికొట్కూరు,నవంబర్ 14,ప్రభాతవార్త :** గ్రంధాలయాలు విద్యార్థులకు ఓ గుప్త నిధి లాంటిదని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఎస్.ఐ.ఎన్.వి.రమణ అన్నారు. సోమవారం 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు గతంలో ఎంతో మంది మేధావులు గ్రంధాలయాలలో ఉన్న పుస్తకాలను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, నిత్యం దొరికే జ్ఞాన సంపద ఇక్కడ ఉంటుందన్నారు. విద్యార్థులు సెలవుల సమయంలో క్రీడలకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో గ్రంధాలయాలకు అంతే ప్రాధానత్య ఇచ్చి మంచి పుస్తకాలను చదివి మీ భవిషత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారి యం.మురళీధర్, గ్రంధాలయ శ్రేయోభిలాషులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ ప్రాంతాన్ని పరిశీలించిన సబ్‌కలెక్టర్

:- కాలేజ్‌కు తాత్కాలిక పైప్‌లైన్ ప్రణాళికలు సిద్ధం చేయండి



కొలతలు పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్

**ఆదోని రూరల్,నవంబరు 14,ప్రభాతవార్త :** ఆదోని మెడికల్ కాలేజీ స్థల ప్రాంతాన్ని సోమవారం ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెడికల్ కాలేజ్ స్థల ఆవరణ నుండి అరెకల్ సంపు వరకు నడుచుకుంటూ వెళ్లి తాత్కాలిక పైప్‌లైన్ వేయుటకు స్థల ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ నిర్మాణం కొరకు నీటి అవసరం ఉన్నందున అరెకల్ సంపు నుండి మెడికల్ కాలేజీ వరకు 1కి.మీ వరకు ఎటువంటి ఇబ్బందిలేకుండ పైప్‌లైన్ ప్రణాళికలు సిద్ధం చేసి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. శాశ్వత నీటిని సరఫరా చేసేందుకు అనువైన అవకాశాలతో తగిన ప్రతిపాదనలను పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎంఎస్ఐడిసి ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ శివరాంరెడ్డి,తహశీల్దార్ వెంకటలక్ష్మి, మండల సర్వేయర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఓంకారంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

**బండిఆత్మకూరు, నవంబరు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఓంకార పుణ్యక్షేత్రంలో శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా శివదీక్ష మాలలో ఉన్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డి శ్రీగంగా ఉమ సమేత ఓంకార సిద్దేశ్వరస్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు వారు బుడ్డాకు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఆయన వెంట టిడిపి నాయకులు బన్నూరు రామలింగారెడ్డి, మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ కంచర్ల సురేష్‌రెడ్డి, నందిపాటి నరసింహారెడ్డి, బైరెడ్డి సుబ్బారెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు మల్లేశ్వర్‌రెడ్డి, కాకనూరు నాగేశ్వర్‌రెడ్డి, జాకీర్‌ఖాన్, తాటికొండ బుగ్గరాముడు, యర్రగుంట్ల సిద్దయ్య, దేవులాపురం కృష్ణారెడ్డి, డిస్ రామలింగం, సర్పంచులు పెద్దన్న, రామచంద్రుడు, సంతజూటూరు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 15వ తేదీ నుండి లెప్రసీ వ్యాధిగ్రస్తుల గుర్తింపు



**కర్నూలు, నవంబర్, 14, ప్రభాతవార్త :** కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు తెలిపారు. సోమవారం సునయన ఆడిటోరియంలోని ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి అనేది మైకోబ్యాక్టీరియా లెప్రి అనే సూక్ష్మ క్రిమి వలన వస్తుందన్నారు. ఈ వ్యాధి వ్యాధిగ్రస్తుల నుండి గాలి మరియు తుంపర్ల ద్వారా సోకే అవకాశం ఉందన్నారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గుర్తించని కుష్ఠు వ్యాధికి సంబంధించి నవంబర్ 15వ తేదీ నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు 21 రోజులు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో ఉన్న 6,43,648 గృహాలకు గానూ 1610 టీమ్స్ నియమించామని వారు ఇంటింటికి వెళ్లి సర్వే మరియు అందరినీ పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రతి టీమ్ లో ఇద్దరు ఉంటారని ఒకరు ఆషా కార్యకర్త మరొకరు వాలంటీర్ అన్నారు. టీమ్స్ లో మహిళలకు ఆషా కార్యకర్త, పురుషులకు మగ వాలంటీర్ పరీక్షించడమే కాక కుష్టు వ్యాధి లక్షణాలైన చర్మంపై స్పర్శలేని రాగి రంగు గల మచ్చలు మరియు చర్మము పొడిగా వుండటం, కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడక పోవడం, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం (చర్మం ఉబ్బెత్తుగా బత్తాయి తొక్కలాగా వుండటం) మరియు చెవులపై బొడిపెలు, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, అరచేతులు, అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం, తెలియకుండానే చేతులు, కాళ్ళల్లో బొబ్బలు రావడం, చేతి వేళ్ళు, కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు లేక జోములు కలిగి వుండుట,కాళ్ళకు చెప్పులు జారి పోవడం,చల్లని లేదా వేడి వస్తువులు స్పర్శ తెలియక పోవడం, పాదాలు (నుడిమలు) వాపు ఉండుటం వంటి వాటిని గుర్తించి నివారణ చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ నాగేశ్వరరావు, జిల్లా కుష్ఠు,ఎయిడ్స్ మరియు టిబి నివారణ అధికారి డాక్టర్ ఎల్.భాస్కర్, ప్రొబేషనరీ డెప్యూటీ కలెక్టర్లు ఎన్.మనోజ్ రెడ్డి, జి.వి.రమణ కాంత్ రెడ్డి,డాక్టర్ రవీంద్రారెడ్డి,హెచ్ఈఓ శివశంకర్, డిప్యూటీ హెచ్ఈఓ దేవ ప్రసాద్, డిపిఎమ్ఓ హక్, ఎన్జీవో సంస్థ ప్రతినిధి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు... మన ప్రభుత్వం సంక్షేమ ఫలాలు

-ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి



**నంద్యాల క్రైం, నవంబరు 14, ప్రభాతవార్త:** మూడున్నర వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రతిపేదోళ్ళ గడపకు సబ్‌సెంట్‌కు సంక్షేమ పలాలు అందుతున్నాయని ఏ రాష్ట్రంలో కూడ ఇలాంటి పథకాలు ముఖ్యమంత్రులు ప్రవేశపెట్టలేదని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ ఇసాక్‌బాష,మున్సిపల్ చైర్మన్ మాబున్నిసాతో కలిసి 7వ వార్డులో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమాన్నినిర్వహించారు. ముందుగా ఆ వార్డు ప్రజలు గజమాలతో సన్మానించారు. వార్డులో తిరుగుతున్నప్పుడు అశేషప్రజానీకం ఆయనకు అపూర్వ స్పందన లభించింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు తమ ఇంటివద్దకే రావడంతో ప్రజల్లో ఆనందబాష్పాలు కురుస్తున్నాయని తెలిపారు. అనాడు ఎన్నికల్లో ఇచ్చిన హామిలకన్నా అధికసంఖ్యలో ముఖ్యమంత్రి హామిలను నెరవేరుస్తున్నారని చెప్పారు. 2024 ఎన్నికల్లో మరోమారు ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు రవీంద్రారెడ్డి, బెస్తసంఘం డైరెక్టరు చంద్రశేఖర్, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టరు సునీత అమృతరాజు, వైస్‌చైర్మన్లు గంగిశెట్టి శ్రీదర్, వైసీపీ నాయకులు రఫీ, గంజి కరీమ్, ఉశేన్‌సా, హాబిబుల్లా, హీమామ్, షెక్షావలి, ఇలియాజ్, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# దర్శనం క్యూలైన్ల వద్ద సెక్యూర్యూటి గార్డుపై దాడి



ఘర్షనకు దిగిన దృష్యం



చికిత్సకు తరలించిన సెక్యూరిటి గార్డు

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్14,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలోని దివ్యాంగుల క్యూలైన్ల వద్ద విధులను నిర్వర్తిస్తున్న సెక్యూర్యూటి గార్డు శ్రీనుపై స్థానిక యువకుడు నవీన్ ప్రత్యక్ష దాడికి దిగిన సంఘటన క్షేత్రంలో వైరల్‌గా మారింది.విధి నిర్వహణలో ఉన్నాడని సైతం మరచి ఎకంగా బాహీ బాహికి దిగడం కొద్దిసేపు భక్తులు దర్శనం వెళ్లే సమయం అలస్యం అయింది.కార్తిక సోమవారం కావడంతో భక్తుల రద్దితో క్యూలైన్లన్ని కిటికిటాలాడాయి.ఈ నేపథ్యాంలోనే స్థానిక యువకుడు తమ వెంట ఉన్నావారిని త్వరగా లోపలికి అనుమతించమని సెక్యూర్యూటి గార్డును అడుగగా దానిని అడ్డుకున్నాడన్న నేపంతో స్థానిక యువకుడు అగ్రహించి వాగ్వివాదనికి దిగి చిలికి చిలకి గాలివాన మారిందన్న విధంగా ఎకంగా ప్రత్యక్ష దాడికి దిగడంతో అ సంఘటనను ప్రత్యక్ష్యంగా చూసిన భక్తులు భయోందళనకు గురిఅయ్యారు.క్యూలైన్ల వద్ద ఘర్షనను తెలుసుకున్న ఆలయ ఆదికారులు సంఘటన స్థలికి చేరుకోవడంతో ఘర్షన సద్దుమనిగింది.ఈ విషయంపై స్థానికంగా ఉన్నా పోలిసు అదికారులను బాదితులు అశ్రయించగా ఇరువురిని పోలిసు అదికారులు విచారణ చెప్పాట్టారు.కాగా ఘర్షనలో స్థానిక యువకుడు సెక్యూర్యూటి గార్డును పిడిగుద్దులు గుద్దడంతో లోతట్టుగా బలంగా తగలడంతో వెంటనే శ్రీశైలదేవస్థానం అసుపత్రికి తరలించగా పరిస్థితిని గమనించిన వైధ్యులు సెక్యూర్యూటి గార్డును సుండిపెంట వైధ్యశాలకు తరలించమని తెలిపారు.తదనంతరం అక్కడి వైధ్యులు ప్రాధమిక చికిత్స అనంతరం అదనపు చికిత్స కోరకు రెఫర్ చేసినట్లు తెలిసింది.ఈ సంఘటనపై ఆలయ ఈఓ లవన్న పోలిసులతో మాట్లడి కేసు నమొదు చేయవలసిందిగా తెలియపరచడం జరిగింది.అయితే స్థానిక యువకుడు నవీన్‌పై పోలిసులు విచారణ జరిపి కేసు నమొదు చేసారా లేదా అన్నది తెలియాలిస ఉంది.

# టిడిపి అధ్యక్షుడి పర్యటన విజయవంతం చేయండి

– జోనల్–5 టిడిపి ఇన్‌చార్జీ అమర్‌నాథ్‌రెడ్డి పిలుపు



**కర్నూలు న్యూసిటీ, నవంబరు 14, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 3 రోజుల పర్యటన నిమిత్తం కర్నూలుకు రానున్న నేపథ్యంలో జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని జోనల్–5 ఇన్‌చార్జీ యన్ అమరనాథ్‌రెడ్డి, కర్నూలు జిల్లా రాష్ట్ర పరిశీలకులు వి ప్రభాకర్ చౌదరి ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులకు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. సమావేశం అనంతరం అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు సోమిశెట్టి, ఇన్‌చార్జీలతో కలిసి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక పాలన, టిడిపి నాయకులపై కొనసాగిస్తున్న కక్షపూరిత రాజకీయాలు, సామాన్య ప్రజలపై ప్రభుత్వం వేస్తున్న భారం, రైతుల పట్ల, వ్యాపారుల పట్ల, ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను వారు ఎండగట్టారు. రాబోయే రోజుల్లో పార్టీ ఎలా అండగా ఉంటుందన్న విషయం, వారికి భరోసా కల్పించేందుకు చంద్రబాబు పర్యటన ఉంటుందని తెలిపారు. ఈపర్యటనలో పత్తికొండ, ఆధోని, ఎమ్మిగనూరు రోడ్ షో బాదుడే బాదుడు కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. తెలంగాణ మంత్రి హరీష్‌రావు పోలవరం ప్రాజెక్టు పూర్తికావడానికి ఇంకా 5 లేక 10 సంవత్సరాలు పడుతుందని బహిరంగంగా విమర్శిస్తే మన ముఖ్యమంత్రి గానీ, నీటిపారుదల మంత్రి గానీ పోలవరం గురించి బదులివ్వలేని స్థితిలోఉన్నారని యద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకించి దీక్ష చేసిన జగన్ ప్రారంభోత్సవానికి వెళ్లారు. మాటతప్పడు, మడిమ తిప్పడు అంటున్న వైసీపీ మంత్రులు గతంలో పోలవరం 2020 డిసెంబరు నాటికి పూర్తిచేస్తామన్న అనిల్‌కుమార్ యాదవ్ గానీ 2022కు పోలవరం ద్వారా నీళ్లు ఇస్తామన్న సిఎం జగన్ సమాధానం ఇవ్వలేకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కెయి ప్రభాకర్, బిటి నాయుడు,ఎం సత్యనారాయణరాజు,నియోజకవర్గ ఇన్‌చార్జిలు టిజి భరత్, కెయి శ్యాంకుమార్, పి తిక్కారెడ్డి, బివి జయనాగేశ్వర్‌రెడ్డి, సుజాతమ్మ, అకెపోగు ప్రభాకర్, గౌరు చరితారెడ్డి, ధర్మవరం సుబ్బారెడ్డి, ప్రొగ్రామ్ కో–ఆర్డినేటర్ జివి గౌతమ్, యాదగిరి రాంప్రసాద్, టిడిపి సాధికార బెస్త రాష్ట్ర కన్వీనర్ సుభాస్ చంద్రభోస్, పిజి వెంకటేష్, జి వెంకటరమణయ్య, బిసి సెల్ మహిళా కన్వీనర్ చంద్రకళబాయి తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడిపై భారం పడకుండ టిడ్కో ఇళ్లు పూర్తిచేసిన జగన్

- వైకాపా సోషల్ మీడియా ఇంచార్జ్ పెద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పెద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి

**ఆదోని,నవంబరు 14,ప్రభాతవార్త :** పేదవాడిపై భారం పడకుండ ఇళ్లు పూర్తి చేసి పేదలకు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికు దక్కుతుందని వైకాపా సోషల్ మీడియా ఇంచార్జ్ పెద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు 2015–17మధ్య టిడ్కో హౌసింగ్ అని షీర్ వాల్ టెక్నాలజీ అని కేవలం 6నెలల్లో ఇళ్లు కట్టేయొచ్చని చెప్పారని చంద్రబాబు చెప్పడమే ఆలస్యం ఎల్లో మీడియా ఈ హౌసింగ్‌పై విపరీతమైన డబ్బా కొట్టడం ప్రారంభించిందన్నారు. నాడు చంద్రబాబు బిజెపి ప్రభుత్వంతో ఉన్న సంబంధాల దృష్ట్యా పేపర్ మీద చూపించడం చాలా సులభం కాబట్టి ఏకంగా 7,01,400ఇళ్లు కేంద్రప్రభుత్వం నుండి మంజూరు చేయించుకున్నారన్నారు. 7లక్షల ఇళ్లకు కేంద్రం నుండి శాంక్షన్ చేయించుకుని 5లక్షల ఇళ్లకు మాత్రమే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి 4,54,700ఇళ్లకే టెండర్లు పిలిచారన్నారు. టెండర్లు పిలిచిన ఇళ్లన్నింటికీ ఫౌండేషన్ వేశారా..అంటే వేయలేదు..వీటిలో 3,09,432ఇళ్లు మాత్రమే పనులు ప్రారంభించడానికి కారణం ఏమిటని..ల్యాండ్ లేక ప్రారంభించలేదా..పోనీ ఈ 3,09,432ఇళ్లకి ల్యాండ్ ఎక్కడ నుండి వచ్చిందని ప్రశ్నించారు. వైసిపి తన ఐదేళ్ల పాలన హయాంలో 24లక్షల ఇళ్లు కట్టిన నేపథ్యంలో అప్పుడు వైఎస్సార్ సేకరించిన భూమి ఏదైతే ఉందో ఆ భూమిలో మాత్రమే చంద్రబాబు ఫౌండేషన్ వేశారు కానీ అదనంగా ఒక్కసెంటు భూమి కూడా సేకరించలేదన్నారు. షీర్‌వాల్ టెక్నాలజీ ఆరు నెలల్లో పూర్తి చేస్తాం అంటూ ప్రగల్భాలు పలికిన చంద్రబాబు ఫౌండేషన్ వేసిన ఈ 3,09,432ఇళ్లలో కూడా ఒక్క ఇళ్లు కూడా తన పాలనలో ఎవ్వరికి ఇచ్చింది లేదన్నారు. ఎందుకివ్వలేదంటే ఏవీ పూర్తిగా అందుబాటులోకి రాలేదన్నారు. ఈ 3,09,432 ఇళ్లలో చంద్రబాబు దిగిపోయే సమయానికి కాలువలు,నీళ్లు,కరెంటు లేకుండపూర్తి చేసిన ఇళ్లు (300ఎస్ఎఫ్‌టిలో 39,617)(365 ఎస్,ఎఫ్‌టిలో 13,614) (430 ఎస్ఎఫ్‌టిలో 24,140) అంటే మొత్తంగా 77,371ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని వీటికి ఇంఫ్రాస్ట్రక్చర్ పూర్తి కాలేదన్నారు. సుమారు 38వేల ఇండ్లు శ్లాబులు వేసి వదిలేశారన్నారు. సుమారు 71వేల ఇళ్లు సగం కన్నా తక్కువ స్టేజిలో ఉన్నాయని ఇక చంద్రబాబు దిగిపోయే సమయానికి బేస్‌మెంట్ లెవల్ కూడా దాటని 1,19,120లు ఉన్నాయన్నారు. అంతేకాకుండ జగన్ ప్రభుత్వం వచ్చే సమయానికి రూ.3వేల కోట్లు బకాయిలు పెట్టి వెళ్లారన్నారు. పైగా చంద్రబాబు 300ఎస్ఎఫ్‌టి ఇళ్ల పేదవాడైన లబ్దిదారుడిపై 2.65లక్షల లోన్ భారం మోపారన్నారు. ఆ అప్పు తీర్చడానికి 20ఏళ్ల పాటు నెలనెల రూ.3వేలు వడ్డీతో సహా కలిపితే మొత్తం అది 7లక్షలు అవుతుందని అది ఆ పేదవాడిపై మోపిన భారమని అయితే జగన్ ఆ మొత్తం భారాన్ని తానే మోస్తానని చెప్పి పేదవాడిపై భారం పడకుండ మొత్తం రూ.10,464కోట్లు చెల్లించడానికి ముందుకొచ్చారన్నారు. దీన్నిబట్టి టిడ్కో ఇళ్ల క్రెడిట్ ఎవరికి ఇవ్వాలో విజ్ఞులైన ప్రజలే ఆలోచించాలన్నారు.

# దిశ పోలీస్‌స్టేషన్ డిఎస్పీగా వెంకట్రామయ్య



జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పీ వెంకట్రామయ్య

**కర్నూలు క్రైం, నవంబరు 14, ప్రభాతవార్త:** కర్నూలు దిశ పోలీస్‌స్టేషన్ డిఎస్పీగా బి వెంకట్రామయ్య బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్‌ని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. 2022 ఆగష్టు 21వ తేది నుంచి 2022 నవంబర్ 11వ తేది వరకు అటాచ్‌మెంట్‌పై నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ అఫీసుకు కేటాయించబడిన డిఎస్పీ వెంకట్రామయ్య తిరిగి పూర్వపు స్థానమైన కర్నూలు దిశ పోలీస్‌స్టేషన్ డిఎస్పీగా శనివారం బాధ్యతలు చేపట్టారు.

# ఐఎంఎ ద్వారా ప్రజలకు అధునిక వైద్యసేవలు

– రాష్ట్ర వైద్య వైజ్ఞానిక సదస్సులో చికిత్స విధానాలపై ప్రజెంటేషన్ – రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షుడు



ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన డా.రవికృష్ణకు సన్మానం

**నంద్యాల, నవంబరు 14, ప్రభాతవార్త:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అద్వర్యంలో రాష్ట్రంలోను, దేశంలోను వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేపట్టనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన డా.గుర్రాల రవికృష్ణ పేర్కొన్నారు. సోమవారం 7వ వార్షిక వైద్య విజ్ఞానిక సదస్సు ముగింపు సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎంఎ జాతీయస్థాయి సంఘమని ఎపీ రాష్ట్రశాఖలో 25 జిల్లాల్లో 100 బ్రాంచిలలో 20 వేల మంది సభ్యులున్నారన్నారు. వీరు ప్రభుత్వ ప్రైవేట్ రంగంలో వైద్యసేవలు అందిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి అసుపత్రుల రిజిస్ట్రేషన్‌కు ఏకగవాక్ష విధానంలో అనుమతులు తీసుకురావడానికి కృషిచేసామన్నారు. ప్రభుత్వం చేపట్టె ఆరోగ్యసేవాకార్యక్రమాల్లో తమవంతు బాధ్యత చేపడుతుందన్నారు. ఈసదస్సులో గుండె, క్యాన్సర్, పిల్లల వ్యాధులు,చెవి, ముక్కు, గొంతు, కంటి, ఊపితిత్తులు, మెదడు, వెన్నముక, లివర్, మూత్రపిండాలు, నరాల వ్యాధులు, షుగర్‌వ్యాధి వంటి అనేక జబ్బులకు మల్టిమీడియా ప్రజెంటేషన్ ద్వారా వచ్చిన నిష్ణాతులైన వైద్యనిపుణులు వివరించి అవగాహన కల్పించారు. డా.సమరం ప్రత్యేక అకర్షణగా నిలిచారు. డా.త్యాగరాజురెడ్డి, డా.నల్లూరి రాఘవరావు, డా.శ్రీనివాసచార్యులు, డా.సహదేవుడు, డా.మధుసూధన్‌రావులకు దివంగత డా.కరణమూర్తి జీవితకాల సాఫల్య పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈసదస్సులో వివిధ వ్యాసాలతో కూడిన ప్రత్యేక సావనీర్‌ను ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా అవిష్కరించారు. క్రీడాపోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 50 మంది ప్రముఖ వైద్యులు, నిపుణులు ప్రసంగాలకు అనుసంధానకర్తలుగా వ్యవహరించారు. రాష్ట్రస్థాయిలో ప్రఖ్యాతమైన వైద్యనిపుణులు, డాక్టర్లు రమేష్, రాజేంద్రధీన్, సిపాయి సుబ్రమణ్యం, సాయికుమార్, రాజశేఖర్ చక్రవర్తి, సాయికళ్యాణ్, సంపత్, గౌరవ్ సుధాకర్, హరిత రవీంద్ర, రఫీక్ అహ్మద్, సురేంద్ర నెహ్రూ, రామ్ స్వరూప్ జవహర్ పివి సుధాకర్, మదుసూధన్‌రావు, భార్గవర్ధన్‌రెడ్డి, సురేష్,నారాయణరావు, రాజశేఖర్, అనిల్, మణిదీప్, నిహారిక, ఉప్పులూరి కళ్యాణ్, కృష్ణమోహన్, రాఘవేంద్ర, ప్రతాపవర్మ ప్రసంగించారు. నంద్యాల నూతన అధ్యక్షులుగా డా.జఫ్రుల్లా, మహిళా విభాగ అధ్యక్ష కార్యదర్శులుగా డా.నాగమణి, నర్మద డా.వసుధ, డా.లక్ష్మీసౌజన్యలు ఎన్నికయ్యారు. సదస్సులో నిర్వాహక కమిటీ చైర్మన్ డా.మధుసూధన్‌రెడ్డి, డా.అనిల్‌కుమార్, డా.మధుసూదన్‌రావు, డా.విజయభాస్కర్‌రెడ్డి, డా.వనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎన్నికైన రవికృష్ణను కమిటీ సభ్యులు సన్మానించారు.

# రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించిన ఎంఎల్ఏ



లబ్దిదారులకు పట్టాలు అందిస్తున్న ఎంఎల్ఏ

**మంత్రాలయం,నవంబర్ 14,ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి మరోసారి నిరూపించారు. మంత్రాలయం మండలం లోని వగరూరు గ్రామంలో అర్హులైన లబ్దిదారులకు రెండు రోజుల్లో ఇంటి పట్టాలు మంజూరు చేసి సమస్యను పరిష్కరించారు.వివరాల మేరకు గత శనివారం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో గడప–గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంఎల్ఏ గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో గ్రామానికి చెందిన అనీషా,పరివీన్ అనే ఇద్దరు మహిళలు మాకు నివాసం చేయడానికి ఇంటిస్థలం లేదని,ఎలాగైనా దయతలచి మాకు ఇంటిపట్టాలు మంజూరు చేయించి ఆదుకోవాలని ఎంఎల్ఏ దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే ఉన్న రెవిన్యూ అధికారులను పిలిపించి రెండు రోజుల్లో ఈ మహిళలకు ఇంటిపట్టాలు మంజూరు చేయాలని ఆదేశించారు.ఎంఎల్ఏ ఆదేశాల మేరకు సోమవారం వి.తిమ్మాపురం గ్రామంలో గడప–గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉన్నఎంఎల్ఏ లబ్దిదారులను పిలిపించి వారికి జగనన్న కాలనీలో ఇంటిస్థలాలు మంజూరు చేసిన ఇంటిపట్టాలు మంజూరు చేసి పట్టాలను అందజేశారు. సమస్యను పరిష్కరించిన ఎంఎల్ఏకు లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ విశ్వనాథ్‌రెడ్డి,వగరూరు గ్రామ సర్పంచ్ లింగారెడ్డి,కోలే మాభాషా,ఇంఛార్జ ఆర్ఐ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందించడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం

- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

–చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీదేవి...



**వెల్దుర్తి,నవంబర్14,ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందించడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.ఎమ్మెల్యే స్వగ్రామమైన చెరుకులపాడు గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఆమె ముందుగా శివాలయంలో కార్తీకమాసం సందర్భంగా స్వామి వారికి కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.ప్రజలంతా సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఆ పరమేశ్వరున్ని వేడుకున్నామన్నారు.అనంతరం ఎమ్మెల్యే గ్రామసర్పంచ్ బోయరాములమ్మ,వైఎస్ ఎంపిపి కురువ రాజేశ్వరి,వైకాపా నాయకులు,అధికారులతో కలిసి గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందించారు.ఎన్నికలకు ముందు ప్రజాసంకల్పయాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల మేరకు దాదాపుగా 95 శాతం అమలు చేసి అన్ని వర్గాల వారికి ప్రభుత్వ పథకాలు సచివాలయం వ్యవస్థ ద్వార ఇంటింటికి నేరుగా అందిస్తున్నామన్నారు. ఇదే క్రమంలో గ్రామ ఎంపిటిసి వైఎస్ ఎంపిపి రాజేశ్వరి కుటుంబసభ్యులతో ఎమ్మెల్యే శ్రీదేవికి గజమాలతో స్వాగతం పలికారు.ఇలా అడుగడుగునా అప్యాయతతో ఎమ్మెల్యేను ప్రజలు ఆదరించారు.కొందరు తమకు స్థలాలు ఉన్నాయి ఇళ్లు కావాలని ఎమ్మెల్యేను అడుగగా హౌసింగ్ వారిని పిలిపించి ఇళ్ల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.అదేవిధంగా గ్రామంలోని చిన్నారులకు ఎమ్మెల్యే బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.బాగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కంగాటి వంశీధర్‌రెడ్డి,గ్రామసర్పంచ్ బోయరాములమ్మ,వైఎస్ ఎంపిపి కురువ రాజేశ్వరి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,ఎంపిడిఓ శ్రీనివాసరావు,డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్,ఇఓఆర్డీ నరసింహులు,పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి,ఆర్ఐ అబ్దుల్‌కలాం,విఆర్వో రమణారెడ్డి,పిఎస్ రాధిక,వైకాపా నాయకులు మోహన్,శివ,వెంకటనాయుడు,జి.యస్.ఆరిఫ్,సచివాలయం ఉద్యోగులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేద్దాం కెఈ శ్యాంకుమార్



మాట్లాడుతున్న కెఈ శ్యాంకుమార్

**మద్దికెర,నవంబరు 14,ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గానికి ఈ నెల 16వ తేదీన విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను మద్దికెర మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం మద్దికెరలోని డిపిఎపి కమిటీ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కెఈ శ్యాంకుమార్ మాట్లాడుతూ చంద్రబాబు ఈ నెల 16న హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో ఓర్వకల్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుండి రోడ్డు గుండా వాహనంలో పత్తికొండకు చేరుకుని బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు,మాజీ జడ్‌పిటిసిలు రాజన్నయాదవ్,పురుషోత్తమం చౌదరి,జిల్లా పార్లమెంట్ కార్యవర్గ సభ్యుడు గూడూరు ధనుంజయ యాదవ్, టౌన్ ప్రెసిడెంట్ గడ్డం రామాంజనేయులు,పారా రాఘవేంద్ర,లక్ష్మి నారాయణ,వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు,మహిళా నాయకురాళ్లు,మాజీ ఎంపిటిసిలు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**పత్తికొండ,నవంబరు 14,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సిఐ మురళీమోహన్ అన్నారు. సోమవారం లక్కీ మొబైల్ ఆద్వర్యంలో పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఎస్ఐ ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 51 యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మురళీమోహన్ మాట్లాడుతూ రక్తహీనతతో ఆసుపత్రిలో చేరిన రోగులకు రక్తదానం చేస్తే వారి ప్రాణాలు కాపాడిన వారవు తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్కీమొబైల్ ప్రొపరేటర్ రమేష్,శివకుమార్, సురేష్,రాజ్ గుప్తా,ఎరుకల శీను,ఇమ్రాన్,మస్తాన్,కాశీ,షరీఫ్ తదితరులున్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ మురళీమోహన్